VISALAANDHRA, VIJAYAWADA—Phone No. 376

రిజిష్టర్డు నెం. 6097. 4 పేజీలు : ఒక అణా

విశాలాంధ్ర

సంపుటి 2 ★ విజయవాడ : బుధవారం; మే 20, 1953 ★ సంచిక 63

అగ్రరాజ్య సమావేశ సూచనకు
స్టాండి నేవియా దేశాల సుముఖత

ఆస్లో, మే 19

స్వీడన్, నార్వే, డెన్మార్కు దేశాల విదేశాంగ మంత్రులు ఒక్కడ సమావేశమై, అగ్రరాజ్య నాయకుల సమావేశం త్వరగా జరగడం మంచిదని బ్రిటిషు ప్రధాని చర్చిల్ చేసిన సూచనను పూర్తిగా బలపరచడానికి నిశ్చయించారు.

సిటీ టెక్నికల్ కాలేజి
ఏలూరు రోడ్ విజయవాడ

పుట్ ప్రారంభం జూన్ 16 న. ప్రాక్టికల్ ట్రయినింగు యివ్వబడును.

ఓవర్సీర్స్, డ్రాఫ్ట్సుమన్ కోర్సు 10 మాసాలు. S. S. L. C. పెట్రీక్యులేషన్ తప్పినవారుకూడా అర్హులు. ఈ పరీక్షలో నెగ్గినవారు నెలకు 100 నుండి 230 రూపాయిలు వరకు సంపాదించుకోగలరు.

A. M. I. E. కోర్సు 3 సం॥లు. ఇంటర్ M. P. C. గ్రూపు మాత్రం హ్యాపయినవారు, 1, 2, పార్టులు తప్పినవారూ అర్హులు. దీనిలో నెగ్గినవారు B. E. లేక B. Sc (Eng) డిగ్రీల వారితో సమానులు.

వివరాలకు : రు. 1/- M. O. ద్వారా పంపవలెను. —ప్రిన్సిపాల్

ఇండియా దృఢంగా నిలబడితే ప్రపంచ శాంతి స్థాపన తథ్యం

సోవియట్, చైనాలలో అభిప్రాయం గురించి

శ్రీ గోపాలన్ వివరణ

స్టాలిన్ మరణానంతరం రష్యా విధానం మారలేదని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మే 19

యుద్ధమూ, శాంతియూ, అన్న సమస్య పూర్తిగా ఇండియా పైన ఆధారపడి ఉన్నదన్న భావంతో సోవియట్ రష్యా, చైనాలు రెండూ భారతదేశంవైపు ఎదురు చూస్తున్నాయని ప్రజాసభలో కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ నేడు పత్రికాప్రతినిధుల సమావేశంలో తెలిపారు.

రష్యా, చైనాలనుండి ఇండియాకు తిరిగి వచ్చిన తరువాత శ్రీ గోపాలన్ పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడటం యిదే మొట్టమొదటిసారి. శ్రీ గోపాలన్ ఈ సందర్భంలో యింకా యిలా అన్నారు :

"ఇండియా దృఢంగా నిలబడే పక్షంలో, ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ తదితరులు చేస్తున్న కొన్ని ప్రకటనల ప్రకారమే ఇండియా నిలబడితే మరొక యుద్ధంవచ్చే సమస్యలేదని అత్యంత త్వరలోనే శాంతి ఏర్పడగలదని రష్యా, చైనాలు భావించుతున్నాయి."

సోవియట్ రష్యా, చైనాలలో భారతదేశం అన్నా, భారతీయ సంస్కృతి అన్నా అత్యంత గౌరవం ఉన్నదనీ, తానెక్కడకు వెళ్లినా భారతీయుడుగా చాలా మర్యాద పొందానని శ్రీ గోపాలన్ తెలియజేశారు.

రష్యా చైనాలలో శ్రీ గోపాలన్ ఎనిమిది మాసాలపాటు గడిపారు. ఇందులో మూడు నెలలు ఆయన సోవియట్ ఆసుపత్రులలోనూ, నల్ల సముద్రము సమీపంలోని బానాటోరియం లోనూ గడిపారు. సోవియట్ లో ఉండగా గోపాలన్‌కు అల్సెండిసిటిస్ రావడం, దాని నిమ్మాలనకు ఆపరేషన్ చేయగా డబుల్ నిమోనియా రావడం జరిగింది.

మాస్కోలో జరిగిన సోవియట్ యూనియన్ కమ్యూనిస్టుపార్టీ 19 వ మహాసభలో మూడురోజులుపాటు పాల్గొన్నానని, స్టాలిన్ అంత్య క్రియలకు హాజరయ్యానని గోపాలన్ తెలిపారు.

లెనిన్‌గ్రాడ్ టూరిస్టుల్ దర్శించానని, మాస్కోనుండి పెకింగ్‌కు రైలులో ప్రయాణం చేశాననీ, దారిలో అనేక చోట్ల దిగి వ్యవసాయ క్షేత్రాలను, ఫ్యాక్టరీలను, చర్చీలనూ, మశీదులను దర్శించానని ఆయన తెలిపారు.

గోపాలన్‌కు ఇంకా స్వస్థత చేకూరినట్లులేదు. కాబట్టి ఇంకా విశ్రాంతి వున్నది. పత్రికా ప్రతినిధులతో కూర్చునే మాట్లాడాడు.

రష్యా - చైనాలలో నిర్మాణ కృషి

ఆయన యిలా అన్నారు :

శాంతిలో సోవియట్ ప్రజల గొప్ప నిర్మాణ కార్యక్రమాలతో మునిగి వున్నారు. రోడ్ - వాగ్లా కాలువను చక్కజేయగా పూర్తిచేశారు. హైడ్రోలిక్ నదీ బలాలను ఎడాపెడా వైపు మరలించి సస్యక్షామలం చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఎక్కడ చూసినా శాంతి పోస్టర్లు, ఎక్కడ విన్నా శాంతి నినాదాలే. సమాజంలో కష్టజీవులకు అత్యంత గౌరవం ఉంది.

చైనాలో నాకు ఒక "మరపురాని అనుభవం" కనిపించింది. భూమి పంపక కార్యక్రమం పూర్తి అయింది. సోవియట్ యూనియన్ సహాయంతో చైనా వివిధ పరిశ్రమలు పురోగమిస్తున్నాయి. కర్మాగారాలు నిర్మాణమవుతున్నాయి. రైతులు ఆనందంతో వున్నారు. రాష్ట్ర శాసనసభకు సంబంధించిన కార్యక్రమాలలో సోవియట్ యూనియన్‌ను అందుకొంటుంది.

సోవియట్ విధానంలో మార్పులేదు

స్టాలిన్ మరణానంతరం సోవియట్ విధానంలో ఏమైనా మార్పు మీకు కనపడిందా అన్న ఒక విలేకరి ప్రశ్నకు శ్రీ గోపాలన్ సమాధానం చెప్తూ యిలా అన్నారు :

"సోవియట్ మూల విధానంలో మార్పులేకపోవడం అనివార్యం. కమ్యూనిస్టు, సోషలిస్టుపార్టీ కార్యకర్తలు ఒకదానితో ఒకటి మనకాలనే సిద్ధాంతంపై సోవియట్ పాలసీ నిర్ణయించబడింది. స్టాలిన్ పాలసీ నిజానికి ఆయన వ్యక్తిగత విధానం మాత్రమేకాదు. ఈనాడు సోవియటు విధానానికి సారథ్యం వహించుచున్న ముఖ్యులంతా స్టాలిన్‌తో సన్నిహితంగా పనిచేశారు."

భారతదేశం పట్ల ఆసక్తి

సోవియట్ యూనియన్‌లోని అనేక ప్రాంతాలలో ప్రజలు భారతదేశంపట్ల ఎంతో ఆసక్తిని కనపరచడం తాను స్వయంగా చూశానని శ్రీ గోపాలన్ తెలుపుతూ యిలా అన్నారు :

లెనిన్ గ్రాడ్‌లోని వింటర్ పాలసీలో ఒక మ్యూజియంకు "ఆశ్రమం" అని పేరు పెట్టారు. ఆ మ్యూజియంలో గల నాలుగు పెద్దగదులలో భారతీయ చిత్రకళ, ఇండియాను గురించిన గ్రంథాలు ఉన్నాయి. ఈ గ్రంథాల్లో తులసీదాస్ రామాయణం, మహాభారతం ఉన్నాయి. భారత మహాకవులైన వల్లతోల్, హరీంద్రనాథ్ చట్టోపాధ్యాయుల పద్యాలను రష్యావారు అనువదించి చదువుకొంటున్నారు.

టూర్కిస్టాన్ మ్యూజియంలో ఒక ఇండియన్ హాల్ ఉంది. ప్రతిఒక్క దేశాన్ని గురించి అధ్యయనం చేయడానికి సోవియట్ ప్రభుత్వం వేరువేరు డిపార్టుమెంటులను స్థాపించింది. ఇండియాకు సంబంధించిన డిపార్టుమెంటు అధికారులను నేను కలుసుకొన్నాను. ఇండియాను గురించి నాకు తెలిసినదానికంటె వారికే ఎక్కువ తెలిసివున్నట్లు కనిపించింది. మనదేశ వార్తా పత్రికలూ, ప్రభుత్వప్రచురణలు, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీతోసహా వివిధ రాజకీయ పార్టీల తీర్మానాలూ, ఇండియాను గురించిన యితర సారస్వతాన్ని వారు చదువుతారు.

కొరియాపట్ల ఇండియా వైఖరి

అమెరికాకు తాను వెళ్లడించగలనని రాధాకృష్ణ

లండన్, మే 18

ఇండియన్ రిపబ్లిక్ ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్ అమెరికా వెళుతూ నేడు లండన్ చేరారు.

అమెరికా, కెనడా ప్రభుత్వాల ఆహ్వానంపై ఆదేశాలలో పర్యటించడానికి రాధాకృష్ణన్ వెళుతున్నారు. వచ్చేనెలాఖరుకు రాధాకృష్ణన్ లండన్ తిరిగి వస్తారు.

నెహ్రూ లండన్‌కు పట్టాభిషేకోత్సవ సందర్భంలో వస్తున్నా, అగ్రరాజ్య చతుష్టయ సమావేశానికి ఒకవేళ నేను తీసుకొస్తున్నట్లు తనకు తెలియదని రాధాకృష్ణ తెలియజేశారు.

డాక్టర్ రాధాకృష్ణ తాను నాలుగు వారాలు అమెరికాలో పర్యటించుతానని, ముఖ్య అంతర్జాతీయ పరిస్థితులపట్ల, ముఖ్యంగా కొరియాపట్ల ఇండియా వైఖరిని అక్కడ వివరచబోవు తానని తెలియజేశారు.

ఐక్యరాజ్య సమితి సాంస్కృతిక శాఖకు అధ్యక్షుడయిన రాధాకృష్ణ, ఆ శాఖ సాంకేతిక సమావేశానికి పారిస్‌కు వెళ్ళేముందు కెనడాలో ఒక వారంపాటు పర్యటించుతారు. తర్వాత బ్రిటన్, హాలెండ్, బెల్జియం, ఆస్ట్రియా, యుగోస్లావియా, రోమ్‌లలో పర్యటించి ఢిల్లీలో ఇండియా చేరుతారు.

ప్రజాసభకు, రాష్ట్రాల శాసన సభలకు

సభ్యుల సంఖ్యా నిర్ణయం

డీలిమిటేషన్ కమిషన్ ప్రతిపాదనలు: ఆంధ్ర శాసనసభకు 168 సభ్యులు

న్యూఢిల్లీ, మే 18

1951 జనాభా లెక్కల ప్రాతిపదిక ననుసరించి ప్రజాసభకూ, వివిధరాష్ట్ర శాసనసభలకు ఉండవలసిన సభ్యుల సంఖ్యను నిర్ణయిస్తూ కేంద్ర ప్రభుత్వంచే నియమించబడిన డీలిమిటేషన్ కమిషన్ ప్రతిపాదనలను ఇండియా ప్రభుత్వం నేడు ఒక అసాధారణ గెజట్ ద్వారా ప్రకటించింది.

కమిషన్ ప్రతిపాదనల ప్రకారం ఆంధ్ర శాసనసభలో 168 సభ్యులూ, శాసించిన మద్రాసులో 245 మంది ఉంటారు.

ఆంధ్రమండి ప్రజాసభకు 28, శాసించిన మద్రాసునుండి 41 మంది సభ్యులు ఎన్నుకోబడతారు.

ప్రజాసభకు మొత్తం దేశంనుండి ఎన్నికోబడవలసిన సభ్యుల సంఖ్య 489 నుండి 500 కు పెంచబడింది. రాజ్యాంగచట్టం ప్రకారం ప్రజాసభలో సభ్యుల సంఖ్య 500 కు మించరాదు.

దీని ప్రకారం యిప్పటికంటే బొంబాయి రాష్ట్రానికి 4, శాసించిన మద్రాసుకు, ఆంధ్రకు కలిపి 2, మైసూరుకు 2, తిరువాంకూర్-కొచ్చిన్‌కు 1, రాజస్థాన్‌కు 1, అలాగా స్థానాలు పెంచబడినాయి. పంజాబ్, వింధ్యప్రదేశ్, ఢిల్లీ, హిమాచల ప్రదేశ్, అజ్మీర్ రాష్ట్రాలకు ఒక్కొక్క స్థానం చొప్పున యిప్పటికంటే తగ్గుతుంది.

బళ్ళారిజిల్లాలోని ఆలూరు భాగం మైసూరులో కలపకూడదనే భావంతోనే మద్రాసుకు ప్రజాసభలో మరి రెండు స్థానాలు హామీచేయబడినాయని తెలుస్తోంది.

రాష్ట్ర శాసనసభకు సంబంధించి ఇక మిగిలిఉన్న 479 స్థానాలు "ఎ" "బి" రాష్ట్రాలకు ఖచ్చితంగా జనాభా ప్రాతిపదికనుబట్టి కేటాయించబడినాయి. ఎ, బి రాష్ట్రాల తరవాత మొత్తంజనాభాను 479 తో విభాజించితే రామారావ 732,983 జనాభాకు ఒక్కొక్క స్థానం కేటాయించవలసి వచ్చింది.

నిమ్నజాతులకు ప్రత్యేకించిన స్థానాల విషయంలో కూడా ఇదేపద్ధతి అనుసరించబడింది.

(మిగతా 4 వ పేజీలో)

కమ్యూనిస్టులే సాకుతో మలయాటీచర్‌పై అంక్ష

స్థానిక 'మెకార్థీల' చర్య

సింగపూర్, మే 19 (వ్యాన్ని పవాల్ చేస్తూ నాయర్ ఇలా అన్నాడు.

సింగపూర్‌లో జన్మించిన భారతీయ ఉపాధ్యాయుడు సి. దేవన్ నాయర్ ఇరవలనే డిపార్టుమెంటు నుండి విడుదల అయ్యాడు. కాని తానిబయటకు పని చేస్తున్న ఎయిడెడ్ స్కూల్‌లో మరిగి ఉపాధ్యాయునిగా తీసుకోడానికి ప్రభుత్వం నిరాకరించింది. ఈ పదవికి "తగనివాడు" అంటూ పేర్కొంది.

వలసరాజ్య తాత్కాలిక కార్యదర్శి డబ్ల్యు. సి. టేలర్ అసెంబ్లీలో ఒక ప్రకటనచేస్తూ నాయర్ డిస్మిస్ చేయబడటమనే విషయమే ఆయన ఉపాధ్యాయుడుగా పనిచేయడాన్ని సంగతి తెలియజేస్తుందన్నాడు.

కమ్యూనిస్టు సానుభూతిపరుడనే పేరుతో నాయర్ డిస్మిస్ చేయబడ్డాడు. కాని నాయర్ పదేపదే ఆ విషయం ఖండించాడు. తమ పార్టీలో విశ్వాసపాత్రులుగా ప్రభుత్వ పనిచేస్తున్నారని కమ్యూనిస్టు నాయకులు ప్రకటించారు.

విశాఖను రాజధానిగా ఒప్పించేందుకు కాంగ్రెస్ నాయకుల రహస్య ప్రచారం

కేంద్రం విశాఖకు సుముఖంగా వున్నదని గుసగుసలు

విజయవాడ, మే 19

నూతనాంధ్ర రాజధానిని విశాఖపట్టణంలో నెలకొల్పటానికి కేంద్ర ప్రభుత్వం సుముఖంగానే ఉన్నదని ఆంధ్ర కాంగ్రెసు అగ్రనాయకులు ప్రచ్ఛన్న ప్రచారం చేస్తున్నట్టు విశ్వసనీయంగా తెలుస్తోంది.

విజయవాడలోనే రాజధానిని నెలకొల్పాలనే ప్రజాభిప్రాయం తెలుగు నాట బలపడుతున్న కొలదీ, కాంగ్రెసు నాయకులకు గాభరా జాస్తి అయింది. ఈ వుద్యమాన్ని ఏదో విధంగా నిరోధించాలని వారు పన్నాగాలు పన్నుతున్నారు. వాటిలో భాగంగానే యిప్పుడు కొందరు ఆంధ్ర కాంగ్రెసు అగ్రనాయకులు, సాధారణ ఆంధ్ర కాంగ్రెసు సభ్యులను మభ్యపరచేందుకు, కేంద్రప్రభుత్వం ఆంధ్రరాజధానిని విశాఖపట్టణంలో నెలకొల్పుటకు సుముఖంగా వుందని ప్రచారం సాగిస్తున్నారట. ప్రధాన బాధ్యతలోనున్న వ్యక్తి ఒకాయన యిటీవల ఈ ప్రచారాన్ని పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెసువాదులవద్ద సాగించాడని నమ్మకంగా తెలుస్తోంది. ఇది పట్టి అభూతకల్పనే అయినప్పటికీ, ఈ విధంగా సాధారణ కాంగ్రెసు సభ్యులను మోసగించి, రాజధానిని మూలనున్న విశాఖకు తరలించాలనేదే వారి ప్రయత్నం.

వెనుకకూడా రాష్ట్ర నిర్మాణ సమస్యలో మద్రాసును ఆంధ్రరాష్ట్ర రాజధానిగా చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సుముఖంగావుందని ఒకదండుపు ప్రచారంసాగించి ఆంధ్ర కాంగ్రెసులో ఆవిధంగా తీర్మానంకూడా ఆమోదింపచేశారు. వాస్తవానికి లోగొ కర్నూలు వెంకట్రావుగారే చెప్పినట్లు, మద్రాసు వస్తుందనే ఆశ ఎవరికీ లేనేలేదు. తిరిగి యీనాడు అదేపాచికను కాంగ్రెసు నాయకులు ప్రయోగిస్తున్నారు.

ఆంధ్ర కమ్యూనిస్టు శాసన సభ్యుల సమావేశం

మద్రాసులో మే 30 న

విజయవాడ, మే 19

మద్రాసు శాసనసభ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు యిలా ప్రకటిస్తున్నారు:

ఆంధ్రరాష్ట్ర రాజధాని నిర్ణయానికి మద్రాసు అసెంబ్లీ ఆంధ్రశాసనసభ్యుల సమావేశం జూన్ 1 వ మద్రాసులో అసెంబ్లీ భవనంలో జరుగుతుంది. ఈ సమావేశంలోనే హైకోర్టు ఎక్కడ వుండవలసిందీ నిర్ణయించేందుకు కూడా అవకాశం వుండవచ్చు.

ఈ సమస్యలను ఆంధ్ర కమ్యూనిస్టు శాసన సభ్యులు ముందుగా చర్చించి ఒక నిర్ణయానికి రావలసివుంది. అందుకుగాను లెజిస్లేచర్ కమ్యూనిస్టుపార్టీ ఆంధ్ర సభ్యుల సమావేశం మే 30 వ తేదీన ఉదయం 9 గంటలకు లెజిస్లేచర్ కమ్యూనిస్టుపార్టీ కార్యాలయంలో జరుగుతుంది. కావ సభ్యులెల్లరూ తప్పక విచ్చేయ కోరుతున్నాను.

తూర్పు పంజాబ్ మునిసిపల్ ఎన్నికలు

చెహర్తాలో కమ్యూనిస్టుల విజయం

అమృతసర్, మే 18

తూర్పు పంజాబ్ రాష్ట్రంలోని చెహర్తా మున్సిపల్ కౌన్సిల్ ఎన్నికలలో కమ్యూనిస్టులు 4 సీట్లు, స్వతంత్రులు 4 సీట్లు, రామరాజ్య పరిషత్తు వారు ఒక సీటు సంపాదించారు.

స్వామిరామానందతీర్థ, మైసూరు ముఖ్యమంత్రి శ్రీ కె. హనుమంతయ్య ప్రయాణం చేస్తున్న విమానం ఇంజన్ చెడిపోయినందున 2 గంటలు ఆలస్యముగా హైదరాబాద్ చేరుకుంది.

తుంగభద్ర ప్రాజెక్టు నిర్వహణ

ఢిల్లీలో మే 28 న చర్చలు

హైదరాబాద్, మే 19

ఆంధ్రరాష్ట్ర నిర్మాణం దృష్ట్యా, తుంగభద్ర ప్రాజెక్టులో మిగిలివుండే భాగాన్ని కొనసాగించడానికి అవసరమయ్యే ఏర్పాట్లను గురించి చర్చించటానికి ప్లానింగ్ కమిషన్ ఆ ప్రాజెక్టుతో సంబంధమున్న రాష్ట్రాల మంత్రులను ఆహ్వానించిందని నేడిక్కడ విశ్వసనీయంగా తెలియవచ్చింది.

ఈ మంత్రుల సమావేశం ఢిల్లీలో మే 28 న జరుగుతుంది. హైదరాబాద్ రాష్ట్రం తరఫున ఆర్థిక మంత్రి డాక్టర్ మేల్కోటే హాజరవుతారు. హైదరాబాద్ రాష్ట్రంలో మేజర్ ప్రాజెక్టుల నిర్వహణ బాధ్యత వహిస్తున్న చీఫ్ ఇంజనీర్ శ్రీ పాపయ్యకూడా సమావేశానికి హాజరవుతారు.

తుంగభద్ర ప్రాజెక్టువల్ల లాభపడే రాష్ట్రాలు ప్రాజెక్టు నిర్మాణానికి ఇకమీదట ఎంతెంత డబ్బు ఇవ్వాలి అనే విషయాన్ని, ఇతర విషయాలను ఈ సమావేశ ఫలితంగా ప్లానింగ్ కమిషన్ నిర్ణయిస్తుందని తెలుస్తున్నది.

కొరియాలో అమెరికన్ల అఘాయిత్యం

రిజర్వాయరు కట్ట వెగటాట్టి గ్రామాలను ముంచారు

హాంకాంగు, మే 18

ఉత్తర కొరియా రాజధాని ప్యాంగ్యాంగ్ నగర సమీపంలో ఉన్న ఒక పెద్ద రిజర్వాయరు కట్టపై అమెరికన్ వైమానికులు, గురిపెట్టి బాంబులు కురిపించారనీ, తత్ఫలితంగా రెండు వందల డిస్ట్రిక్టులకుపైగా (మన ఫర్కాల వంటివి) మునిగిపోయి, రెండు వేల రైతుకుటుంబాలు సర్వస్వం కోల్పోయాయి. మొన్న 13, 14 తేదీలలో ఈ రిజర్వాయరుమీద అమెరికన్లు పనికట్టుకొని దాడి జరిపారని నానజాతి వార్తాసంస్థ తెలిపింది. విశాల ప్రాంతంలోని పంట పూర్తిగా నీట మునిగిపోయింది.

దక్షిణ కొరియా సేనలో విద్యార్థుల నిర్బంధ సమీకరణ

సియోల్, మే 18

దక్షిణ కొరియా మిలిటరీ బలాన్ని 16 నేలనుండి 20 వరకు పెంచడానికి అధికారిక మిలిటరీ అధికారులు నిశ్చయించుకున్నారు. ఇందుకోసం, దక్షిణ కొరియా కళాశాలల్లోంచి విద్యార్థులను సమీకరించాలనుకున్నారు. దక్షిణ కొరియా కళాశాలల్లో ఇందుకు కావలసిన సూత్రాలను అప్పుడే ప్రారంభించారు.

మలయా గెరిల్లాలు

లండన్, మే 18

"ఉపద్రవం కలగించగల సాధనాలు మలయా కమ్యూనిస్టు గెరిల్లాలకింకా ఉన్నాయ"ని మలయాలోని బ్రిటిషు హైకమిషనర్ జనరల్ కెంప్లర్, నేడిక్కడ పత్రికా విలేకరుల సమావేశంలో ప్రకటించాడు.

"వాళ్లను అణచామేగాని, ఇంకా రూపుమాపలేక పోయాము"నిఅన్నాడు.

డల్లెస్ బహిష్కరణ సమితి-ఢిల్లీలో స్థాపన

భారత భూభాగంపై అతని నడుగుపెట్ట నీయరాదని దేశభక్తులందరికీ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 18

అమెరికా విదేశాంగ మంత్రి జాన్ ఫాస్టర్ డల్లస్ ఇండియాకు రాకూడదనే ఉద్యమాన్ని విపులవ్యాప్తి చేసేందుకుగాను నేడిక్కడ "డల్లెస్ బహిష్కరణ సమితి" ఏర్పడింది.

ఈ సమస్యను చర్చించేందుకు నేడిక్కడ కమ్యూనిస్టు, రివల్యూషనరీ సోషలిస్టు, ఫార్వర్డ్‌బ్లాకు సభ్యులు సమావేశం జరిపారు. ఢిల్లీ రాష్ట్ర శాసనసభ్యులు శ్రీ బి. డి. జోషీ, రాణా బంగ్ బహదూర్ సింగు కూడా యీ సమావేశానికి హాజరయ్యారు.

డల్లస్ భారతభూభాగంపై కాలు మోపకుండా దేశభక్తులంతా ప్రతిఘటన చూపాలని అన్ని పార్టీలవారూ నీరు ఒక విజ్ఞప్తి చేశారు. మరొక మారణయుద్ధాన్ని రగుల్కొల్పి ప్రపంచ మంచంతటా తమ ఫాసిస్టు అధికారాన్ని నెలకొల్పాలని చూస్తున్న అమెరికా అమరులూడల్లో ఇండియాకూడా అమరుడవుతుంది. భారత ప్రభుత్వాన్ని ఒప్పించి తేలడమే డల్లస్ ఆశయం అని ఆ విజ్ఞప్తి భారతీయులకు హెచ్చరిస్తోంది.

డల్లస్‌తో ఏ విధమైన ఒప్పందం చేసుకున్నా ఎంత స్వల్ప విషయంలో చేసినా అతడికి మాత్రం మాట యిచ్చినా అది మన స్వాతంత్ర్యాన్ని సార్వభౌమత్వాన్ని అమెరికా కుక్షిగత చెయ్యడానికే కాగలదని భారత ప్రభుత్వాన్ని కూడా నాలు తమ విజ్ఞప్తులో హెచ్చరించారు.

అమెరికన్ సామ్రాజ్య వాదుల యుద్ధ వ్యూహంలో ఇండియా చిక్కుకొనేటు అని మనం డల్లెస్‌ను స్పష్టంగా లేఖద్వారా భారతీయులందరికీ విన్నవించారు.

డల్లెస్ వ్యతిరేక ప్రదర్శనలు

బొంబాయిలో సన్నాహాలు

బొంబాయి, మే 19

"డల్లెస్ వెళ్ళిపో" "ఆసియా ప్రజలు ఆసియావాసులపై యుద్ధం చేయరు" అనే నినాదాలుగల పోస్టర్లు నేడు తెల్లవారేసరికి బొంబాయి నగరమంతటా కనుపించాయి. అమెరికా విదేశాంగ మంత్రి డల్లస్ రేపు ఇక్కడ చేయడంటున్నాడు.

ఈ సందర్భంలో డల్లస్ రాకను నిరసిస్తూ నల్లజెండాల ప్రదర్శనలు, బహిరంగ సభలు బొంబాయిలో ఏర్పాటు చేయబడ్డాయి. నేటి సాయంత్రం కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యాన బహిరంగ సభ అనంతరం సమావేశాలలో "యుద్ధోన్మాది డల్లస్ వెనక్కిపో" అనే నినాదాలతో పెద్దయెత్తున ప్రదర్శనలు జరుగుతాయి. రేపు అమెరికన్ కాన్సులేట్ కార్యాలయం ముందు ప్రదర్శనం జరిపి మెమొరాండం అందజేస్తారు.

★ వెలువడింది
పార్టీ లేఖ నెం. 2

మార్చి 27 - ఏప్రియల్ 8 మధ్య జరిగిన కేంద్ర కమిటీ సమావేశ తీర్మానాలున్నాయి.

డిపాజిట్టు చెల్లించని పార్టీ కమిటీలు తమ ఆర్డరును పంపాలి.

ఆంధ్ర కమ్యూనిస్టు రివిజనిస్టు

" భావప్రకటనా స్వాతంత్ర్యం మన జన్మహక్కు. దానికి రాజ్యాంగం సంపూర్ణంగా అభయమిచ్చే వరకు విశ్రమించము "

విశాలాంధ్ర

20-5-53 బుధవారం

నెహ్రూ పండితుని వితండవాదం

బ్రిటిషు కామన్‌వెల్తులో భాగంగా ఇండియా వుంటుందని సామ్రాజ్య వాదులతో ఒడంబడిక చేసుకొన్నది నెహ్రూ పండితుడే!

ఇండియా ప్రధాన మంత్రిగా ఎలిజిబెత్ రాణి పట్టాభిషేక మహోత్సవానికి వేంచేయనున్నది కాంగ్రెసు అధ్యక్షుడైన నెహ్రూయే!

కాని విచిత్రమేమంటే బ్రిటిషు కామన్‌వెల్తు బంధనాలలో చిక్కున్న నెహ్రూ ప్రభుత్వం తీరని ఆర్థిక చిక్కులను ఎదుర్కోవలసి వస్తూంది. అమెరికన్ సామ్రాజ్యవాదులను అప్పుల కొరకు యాచించవలసి వస్తూంది.

అమెరికా ప్రతినిధుల సభ విదేశాంగ కమిటీ సభ్యులు ఈ మధ్య భారతదేశం పర్యటించి వెళ్లారు. వారితో మాట్లాడుతూ పండిట్ నెహ్రూ, అమెరికా ప్రతియేటా ఇండియాకు 20 కోట్ల డాలర్లు చొప్పున మూడేండ్లు అప్పు యివ్వాలని అర్థించారట. అప్పులో సగం గోధుమల రూపేణా పంపవచ్చునని కోరారట.

ఈ వార్త మనకు ఇండియా ప్రభుత్వ ప్రకటనద్వారా తెలియలేదు. మాట్లాడివెళ్లిన అమెరికన్లు న్యూయార్కు- పోస్టు పత్రికా విలేఖరితో చెప్పారట. ఆ పత్రిక యీ విషయాన్ని బయట పెట్టింది.

ఇంతేకాదు! యుద్ధకాలంలో బ్రిటిషువాళ్లిచ్చిన ప్రోద్బలం వల్లనే భారతదేశంలో కమ్యూనిస్టులు బలపడ్డారని నెహ్రూ పండితుడు చెప్పుకున్నాడట. ఇంతకంటే అపసవ్యం మరొకటి వుండబోదు.

ఏమంటే భారత ప్రజలు రెండువందల యేండ్లుగా బ్రిటిషు పాశవికత్వాన్ని అనుభవించారు. బ్రిటిషు సామ్రాజ్య వాదులను పరమ శత్రువులుగా ఎంచుతున్నారు. అలాంటపుడు బ్రిటిషు వాళ్ళ ప్రోద్బలంవల్ల ఏదైనా పార్టీ బలపడిందంటే అంతకంటే సత్యదూరమైన విషయం వుండబోదు. వాస్తవానికి బ్రిటిషు ప్రోద్బలం వున్న పార్టీ ప్రజలకు దూరమై పోతుంది.

ఉదాహరణకు : భారత స్వాతంత్ర్యోద్యమానికి ద్రోహం చేసి బ్రిటిషు సామ్రాజ్య వాదులతో రాజీ చేసుకున్నాకనే కాంగ్రెసుపార్టీ బలపడిన పడింది. ఒకపుడు ఏకైక జాతీయోద్యమ నాయకుడుగా గుర్తించబడిన కాంగ్రెసుపార్టీ నేడు బ్రిటిషు కామన్‌వెల్తుతో ముడిపడిన అభివృద్ధి నిరోధక వర్గాలకు మాత్రమే ప్రాతినిధ్యం వహించుతోంది.

అందుచేత బ్రిటిషుప్రోద్బలం వలన కమ్యూనిస్టుపార్టీ బలపడిందనడంలో అర్థంలేదు. 1946 వరకు కమ్యూనిస్టుపార్టీ కార్మిక కర్షకుల ఆర్థిక హక్కులకొరకు పోరాడుతూ కేవలం కష్ట నష్టాలలో మాత్రమే పరిమితమైన పలుకుబడి కలిగివుండేది.

కాంగ్రెసు నాయకత్వం జాతీయ విముక్తి పోరాటానికి ద్రోహంచేసి, బ్రిటిషువాళ్లతో రాజీపడ్డాక, కమ్యూనిస్టుపార్టీయే సామ్రాజ్య వ్యతిరేక పోరాటానికి అగ్రగామిగా ముందుకొచ్చింది. బ్రిటిషు కామన్‌వెల్తుతో సంబంధాలు త్రెంచుకోవాలనే నినాదంతో భారత స్వాతంత్ర్య జెండాను నిలబెట్టడానికి నిరంతరం కృషిచేస్తూంది. సామ్రాజ్యవాద సంకెళ్లను అసహ్యించుకునే అన్ని వర్గాలలోనూ, కమ్యూనిస్టుపార్టీ పలుకుబడి విస్తరించింది. జాతీయ శక్తిగా పెంపొందుతూంది.

పండిట్ నెహ్రూ తన పొరపాటును గుర్తించకుండా, అమెరికా నుండి అప్పుకోరే తాపత్రయంలో తాను కమ్యూనిస్టు వ్యతిరేకినని రుజువుచేసికోడానికి, ఆంగ్లో - అమెరికన్ సామ్రాజ్య వాదులమధ్యవున్న వైరుధ్యాలను వినియోగించుకోవాలనే ఆతురతలో ఆ మాటలని వుంటారు.

బ్రిటిషు వాళ్ళతో అనేకంగా మిత్రత్వం నెరపుతున్న కాంగ్రెసు ఎందుకు బలహీనపడుతూందో, ప్రజలచేత అసహ్యించుకో బడుతూందో, నెహ్రూ పండితులు సెలవిస్తారా? తమకు నిజంగా బ్రిటిషు వాళ్లంటే వ్యతిరేకతే వుంటే కామన్‌వెల్తు సంబంధాలను ఎందుకు త్రెంచుకోరు? పట్టాభిషేకానికి ఎందుకు వెళ్లుతున్నారు?

"ఎర్రజెండాల" పై నిజాం నిషేధం

నిజాం ప్రభుత్వం "ఎర్రజండాలు" అనే గ్రంథాన్ని నిషేధించింది. తెలంగాణాలో దారుణ నిర్బంధ వైశాచిక హింసాకాండను ఇంకా కొనసాగిస్తున్న నిజాం ప్రభుత్వం ఇలాంటి నిషేధాలను జారీచేసిందంటే ఆశ్చర్యం లేకపోయినా ఆగ్రహం మాత్రం కల్గక మానదు.

శ్రీ గంగినేని వెంకటేశ్వరరావుగారు వ్రాసిన "ఎర్రజెండాలు" అనే గ్రంథ ప్రాముఖ్యత ఏమిటి?

తెలంగాణాలో నిరంకుశ ముష్కర పరిపాలన సాగించుతున్న నిజాం ప్రభువుకు వ్యతిరేకంగా, అతడు పోషించి ప్రజలపై కేంద్రీకరించిన రజాకార్ రాక్షస మూకలకు వ్యతిరేకంగా, తెలుగు తల్లులు తెలుగు బిడ్డలు మహా వీరోచితంగా పోరాడారు. స్వేచ్ఛకోసం, భూమికోసం, భుక్తికోసం, మానమర్యాదలకోసం జరిపిన సంకుల సమరంలో భారత దేశ చరిత్రలోనే కనివిని ఎరుగని అపూర్వ త్యాగాన్ని శౌర్యాన్ని త్యాగాన్ని ప్రదర్శించారు. ఆంధ్ర మహాసభ, కమ్యూనిస్టుపార్టీల నాయకత్వాన జరిగిన ఈఉజ్వల సమరంలో ఎందరో అసువులు బాశారు. ఎందరో క్షతగాత్రులయ్యారు. ధన, ఆస్థిపాస్తుల నష్టాలకు అంతులేదు. "పోలీసు యాక్షన్" తర్వాతగూడా పరిస్థితులు బాగుపడక పోగా నిజాం ముష్కర దమన నీతినే కొనసాగించుతూ వచ్చి పోలీసు సైనిక సిబ్బందులతో తెలంగాణాలో బీభత్స హింసా కాండ నెలకొల్పాడు నెహ్రూ. ఇట్టి అగ్ని పరీక్షలో రైతుల, కూలీల, సర్వప్రజల పక్షాన నిలబడి, అసువులర్పించిఅమరవీరులయ్యారనేకులు. ఆ అమరవీరులు కార్చిన కన్నీరు, ఓడ్చిన నెత్తురు, అర్పించిన ప్రాణాల దివ్యస్మృతిగా "ఎర్రజెండాలు." వారి పునీతగాథలే "ఎర్రజండాలు."

నిజాం అడుగుజాడల్లోనే నడుస్తున్న "బూర్గుల" కాంగ్రెసు ప్రభుత్వం పుస్తకాలను నిషేధించగలదేమో కాని తెలంగాణా మహావీరుల కీర్తిచంద్రికలను చెరపలేదు! తెలుగు ప్రజల హృదయసీమలలో ముద్రితమైన ఆ మహావీరుల రూపురేఖలను మాపలేదు!

ఇప్పటికైనా "ఎర్రజండాల"పై నిషేధాన్ని ఉపసంహరించుకోవాలని నిజాం ప్రభుత్వాన్ని కోరుతున్నాం. స్వాతంత్ర్య కాముకులంతా, పరిరక్షణ హక్కులను కాంక్షించేవారంతా, సారస్వత ప్రియులంతా "ఎర్రజెండాల"పై నిషేధాన్ని రద్దుచేసేదాకా నిరంతరాందోళన గావించాలని కోరుతున్నాం.

విజయవాడలోనే ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల స్థాపన

అనంతపురం మునిసిపల్ కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానం

అనంతపురం, మే 16

ఆంధ్రదేశానికి సుస్థిరభాగాన వున్న విజయవాడలోనే నూతన రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు స్థాపించి, అనంతపురంలో హైకోర్టు నెలకొల్పాలని మొన్నటిదినం జరిగిన అనంతపురం మునిసిపల్ కౌన్సిల్ ప్రత్యేక సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించబడింది.

తీర్మానం పూర్తి పాఠం :

"శ్రీబాగ్ ఒడంబడిక ననుసరించి రాయలసీమలో ఆంధ్ర రాజధానిగాని, హైకోర్టుగాని స్థాపించవలసిన బాధ్యత ఆంధ్రులపైఉన్నది. విజయవాడ ఆంధ్ర రాష్ట్ర మధ్యభాగమున ఉన్నది కాబట్టి, ప్రభుత్వ కార్యాలయములను అక్కడే నెలకొల్పి, జలవసతి, ఆగ్యము, అనుకూల వాతావరణమువున్న అనంతపురంలో హైకోర్టు స్థాపించవలెను. ఒకవేళ విశాలాంధ్ర ఏర్పడి, హైదరాబాదునకు తరలవలసివచ్చినను, ఇప్పుడు ఇక్కడ నిర్మించు భవనములు ఆంధ్రవిశ్వవిద్యాలయ రెండవ కేంద్రమును అభివృద్ధిపరచుటకు పనికి వచ్చును."

కౌన్సిల్ సభ్యులలో 24 గురికి గాను 23 గురు సభ్యులు హాజరైనారు.

గుంటూరు జిల్లా క్రైస్తవ మహాసభ తీర్మానం

గుంటూరు, మే 17

విజయవాడ - గుంటూరుల మధ్యనున్న ప్రదేశం నూతన రాష్ట్ర రాజధానిగా నిర్ణయించాలని ఆంధ్ర శాసన సభ్యులకు విజ్ఞప్తిచేస్తూ మొన్నటిదినం ఇచ్చట జరిగిన గుంటూరుజిల్లా క్రైస్తవ మహాసభలో ఏకగ్రీవంగా తీర్మానించబడింది.

ఆంధ్రరాష్ట్ర రాజధాని సమస్యను గురించి చర్చించడానికై ఈ మహాసభ ఏర్పాటు చేయబడిందని ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ బెంజిమన్‌గారు తమ స్వాగత వాక్యాలలో తెలియజేశారు.

మహాసభాధ్యక్షులు శ్రీ కె. రాజారావుగారు మాట్లాడుతూ, విశాలాంధ్ర నిర్మాణం జరిగేవరకు ఆంధ్రరాష్ట్ర పుర్వనుం సాగుతుందన్నారు. జస్టిస్ వాంచూ నివేదికను ప్రస్తావించి, రాజధాని, హైకోర్టులు రెండూ ఒకేచోట విజయవాడ - గుంటూరులమధ్య పెట్టవచ్చునని కూడ అందులో సూచించబడిందని చెప్పారు. రాజధాని విషయమై ఆంధ్రరాష్ట్ర న్యాయవాదుల మహాసభ చేసిన తీర్మానానికి ప్రాముఖ్యత వున్నదని నొక్కి వక్కాణించారు.

హంగరీ ముఖ్యనగరంలో పోలిక

కృష్ణానదికి ఇరుప్రక్కన వున్న విజయవాడ - గుంటూరు పట్టణాలను హంగరీ ముఖ్యనగరం బుడాపెస్టుతో పోల్చుతూ, ఇవి దానికంటే కూడ అందంగా వున్నాయని, కృష్ణానదిపై రోడ్డు రెగ్యులేటర్ కట్టినట్లయితే ఇవి రెండూ ఒకటిగా కలిపిపోయి ఒక మహానగరంగా విరాజిల్లుతుందని నుడివారు.

తరువాత శ్రీ బెంజిమన్, జ్ఞానానందం, దశరథ రామయ్య, ఆంజనేయ శర్మ గార్లు ప్రసంగించారు. రాజధాని నిర్ణయించేందుకై జూన్ ఒకటవ తేదీన సమావేశం కాబోయున్న ఆంధ్ర శాసన సభ్యులు ప్రజాశ్రేయస్సునే దృష్టిలో వుంచుకోవాలని ఈవిషయమై సాగించే చర్చలలో రాజకీయాల ప్రసక్తి లేకూడదని విజ్ఞప్తి చేశారు.

రాజధాని నిర్ణయంలో జరిగే కుట్రలు

ప్రజలు భగ్నంచేసి తీరుదారు

ఏలూరు, మే 16

"రాజధాని నిర్ణయంసమస్యను తమ పదవుల పంపకం బేరాలలో తురుపుముక్కగా వినియోగించుకుంటున్న కాంగ్రెస్, లోక్, ప్రజాపార్టీల కుట్రలను ఆంధ్ర ప్రజలు భగ్నంచేస్తారు" అని ఉద్ఘాటించుతూ ఉటాడ గ్రామములో 14 వ తేదీన జరిగిన ఒక బహిరంగసభలో మాట్లాడుతూ జిల్లా కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ నెక్కల పూడి రామారావుగారన్నారు.

సభకు నర్సాపురం తాలూకా రైతు సంఘ కార్యదర్శి శ్రీ చిలుకూరి సుబ్బారావుగారధ్యక్షత వహించారు.

శ్రీ భూపతిరాజు లక్ష్మీ నరసింహరాజుగారు మాట్లాడుతూ శాసనసభలో కమ్యూనిస్టుపార్టీ చేసిన కృషి గురించి మాట్లాడారు.

విజయవాడే ఆంధ్ర రాజధానిగా నిర్ణయించాలని చౌకడిపోలు స్థాపించాలని కోరుతూ సభలో తీర్మానాలు చేయబడినవి.

ఆంధ్ర ప్రజాభిప్రాయం విజయవాడకే అనుకూలం

15 వ తేదీన వల్లూరులో జరిగిన మరొక బహిరంగసభలో శ్రీ నర్సరాజుగారు మాట్లాడుతూ అత్యధిక సంఖ్యాక ప్రజలు విజయవాడ రాజధానిగ కావాలని కోరుతున్నారని స్పష్టం చేశారు. సభకు శ్రీవల్లూరి నరసింహమూర్తిగా రధ్యక్షత వహించారు. విజయవాడే రాజధానిగ నిర్ణయించాలని తీర్మానించబడింది.

శరణార్థుల ఆస్తిపాస్తులు

లాహోర్, మే 18

1953 జులై నాటికి పంజాబ్ (పాకిస్తాన్)లోని శరణార్థుల ఆస్తిని నష్ట పూర్తి చేయడానికి ప్రభుత్వం నిశ్చయించింది. ఇండియా శరణార్థులు క్లెయిమ్ చేస్తున్న వరాన్ని గురించి విచారణ జరపడానికి ఒక ప్రత్యేక శాఖను నియమించడానికి కూడా ప్రభుత్వం నిశ్చయించింది.

రాజస్థాన్ కరువు నివారణకు కృషి

ప్రభుత్వంచే మరి 10 లక్షల రూపాయలు మంజూరు

జైపూర్ మే 17

రాజస్థాన్ కరువు ప్రాంతాల సహాయం నిమిత్తం పరిక్షల రూపాయలను పెంచించడానికి రాజస్థాన్ ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ ఏడాది బడ్జెటులో క్షామ ప్రాంతాల సహాయార్థం 37 లక్షల 50 వేలు, రైతులకు తక్కువీరుణాల నిమిత్తం 30 లక్షలు ప్రభుత్వం కేటాయించింది. ఈ ధనంగాక అదనంగా ఇప్పుడింకో పరిలక్షలను పెంచింద తలుచుకుంది.

కొన్ని తాలూకాల్లో పశుగ్రాసం లేదు, అంచుకని ఇతర ప్రాంతాలనుంచి గడ్డి తేదలుచుకున్న వారికి ప్రభుత్వం ధారాళంగా అనుమతిస్తోంది. ఈ గడ్డిని తక్కువ రేట్లకు రైలులో తెచ్చుకోనే నిమిత్తం ప్రభుత్వం కొంత డబ్బిస్తుంది.

ఈ ప్రాంతంలో గడ్డి మణుగు రూపాయిన్నరనుంచి రెండు రూపాయిల వరకూ అమ్ముతోంది. కాని ప్రజల కొనుగోలు స్థాయి పూర్తిగా పడిపోయి వుండడం వల్ల గడ్డికొని పశువులను మేపుకొనలేక పోతున్నారు. అంచుకని ప్రభుత్వం అక్కడక్కడ గోశాలలు నిర్మించి పశువులకు ఉచితంగా గడ్డి సప్లయి ఏర్పాటు చేస్తోంది.

విశాఖ హార్బరునుండి లక్షలకొలదీ ధాన్యం బస్తాలుదక్షిణాదికిరవాణా

ఆపుజేయాలని శాసనసభ్యుల డిమాండు

విశాఖపట్నం, మే 18

విశాఖజిల్లానుండి దక్షిణాదికి తరలించబడుతూన్న ధాన్యపు రవాణాల పట్ల తమ ఆందోళనను తెలియజేస్తూ శాసన సభ్యులు శ్రీ యం. వీరభద్రం, శ్రీ కె. గోవిందరావుగార్లు యీ దిగువ ప్రకటన చేసారు.

"విశాఖపట్నం రేవునుండి రెండు ఓడలు ఆహారధాన్యాల బస్తాలు నింపుకొని దక్షిణాది ప్రాంతం కొచిన్‌కు బయలుదేరి పోయినట్టు తెలుస్తూంది.

మరి నాలుగు లక్షలు బస్తాలు ఓడలలో తరలించ బడడానికి హార్బరులో సిద్ధంగా పడివున్నాయని కూడా తెలుస్తోంది.

విశాఖజిల్లా ఆహారలోటు అసలే కొరత ప్రాంతం. అందులోను యీ సంవత్సరం పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. పండిన పంట జిల్లా ప్రజల అవసరాలకే సరిపోదు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వంవిశాఖజిల్లాలోనున్న నిల్వలన్నిటినీ విడుదలచేసి దక్షిణాదికి తరలించడం క్షంతవ్యంకాదు.

యలమంచిలి, నరసీపట్నంతాలూకాలలో భీకర పరిస్థితులేర్పడ్డాయి. ప్రభుత్వం వెంటనే కదలి తగు సహాయం చేయకపోతే వేలకొలదీప్రజలు కరువుకు బలికాక తప్పదు.

ఇట్టి పరిస్థితులలో విశాఖజిల్లా నుండి ధాన్యాలు తరలిస్తున్న ప్రభుత్వ ఉద్దేశ్యాలను గురించి ప్రజలు శంకించవలసి వస్తోంది. అంతేకాదు. ఆంధ్ర రాష్ట్రం యేర్పడేలోపల అవకాశమున్నంతవరకు ఆంధ్ర జిల్లాల నుండి విరివిగా ధాన్యాలను దక్షిణాదికి తరలించుకు పోడానికి ప్రభుత్వం నేగిరపడుతుందని కూడా అనుమానించవలసి వస్తూంది.

తరుగు ప్రాంతమైన విశాఖజిల్లా నుండి ఆహార ధాన్యాలను తరలించుకు పోతూన్న ప్రభుత్వవర్యపట్ల అసమ్మతి తెలియజేస్తూ, రవాణాలను ఆపుచేయించాలని, ఈ సందర్భంలో ప్రభుత్వం ఒక విస్పష్టమైన ప్రకటన చేయవలసి వుంటుందని తెలియజేస్తున్నాం."

బస్ వర్కర్‌పై దౌర్జన్యం

నిడదవోలులో

నిడదవోలు, మే 18

లాకౌటు విరమించాలని కలెక్టరు యిచ్చిన ఆదేశాలకు అనుకూలానికి వచ్చిన సిమ్మట కూడా నిడదవోలు వెంకటరమణ మోటారు బస్ సర్వీస్ యజమానులు లాకౌట్ విరమించలేదు సరికదా 18 వ తేదీన దొంగ కార్మికులచే బస్‌లు నడిపించుటకు బస్‌లు షెడ్డునుండి బైటకు తీయించారు. యీ విషయం తెలిసి 2 నెలలుగా నిరుద్యోగులుగా వున్న లని గట్టిగా వాదించుతున్నారు. రాయలసీమ కాంగ్రెసువారిని తనకు అండగా చేసికోవాలని రంగాగారి వ్యూహం!

విశాఖపట్నంలో రాజధానిపెట్టాలని సంజీవరెడ్డిగారు కృషిచేస్తున్నారు.

ప్రజా సోషలిస్టులతో స్నేహాన్ని పెంపొందించుకోడానికీ, లోక్‌పార్టీని బ్రద్దలుచేసి విశాఖ అసెంబ్లీ సభ్యులలో కొందరినైనా తమ అనుచరులుగా చేసికోవాలనీ శ్రీవారి లక్ష్యం.

ఎన్నికలలో ఓడిపోయిన మాజీ మంత్రి కళా వెంకట్రావుగారికి కాంగ్రెసులో రంగాగారి పునః ప్రవేశం కంటకంగావుంది. అందుచేత కాంగ్రెసుఅసెంబ్లీ సభ్యులందరికీ పార్టీ ఆదేశం (మాండేటు) ఇవ్వాలంటున్నారు. కొత్తగాకాంగ్రెసు అసెంబ్లీ పార్టీలో చేరిన లోక్‌పార్టీ సభ్యులు క్రమశిక్షణకు కట్టుబడి వుంటారో లేదో తాడోపేడో ముందుగానే తేల్చుకోవాలని ఈ కాటిల్యుని ఎత్తు.

కమ్యూనిస్టు వ్యతిరేక కూటమి నిర్మించాలని, రాబోయే మంత్రివర్గంలో పదవులు పంచుకోవాలని తాపత్రయపడుతున్న అవకాశవాదుల రాజకీయాలు ఇలా వున్నాయి. ప్రజాశ్రేయస్సుతో వారికి నిమిత్తమేలేదు.

ఇసుక తెక్కెడ - కేడ తక్కెడ బేరాలు వారివి! కాబట్టి ఆంధ్ర ప్రజలంతా జాగ్రత్త వహించాలి! బహుపరాక్!

ఎక్సైజు ఎన్. జి. వోలకు ఉచిత గృహవసతులు

పంచవర్షప్రణాళికలో కల్పించబడాలని ప్రభుత్వానికి విజయవాడ సభ అభ్యర్థన

విజయవాడ, మే 18

భారతప్రభుత్వం పంచవర్ష ప్రణాళికలో గృహనిర్మాణ స్కీములకు కేటాయించిన నిధులనుండి రానున్న మూడు సంవత్సరాలలోను ఎక్సైజు శాఖలో వివిధతరగతుల ఉద్యోగులకు ఉచిత నివాస సౌకర్యం కల్పించాలని కోరుతూ నేడిచ్చట ఎక్సైజు ఎన్. జి. వోల మహాసభ తీర్మానించింది.

నిన్న ఉదయం యిచ్చట ప్రారంభమైన ఆంధ్ర, హైద్రాబాద్ ఎక్సైజు యన్. జీ. వోల సంయుక్త మహాసభ నేటి సాయంత్రం సమాప్తి చెందింది. సభలో అధ్యక్షోపన్యాసం యిస్తూ శ్రీ టి. యన్. రామానుజంగారు ప్రభుత్వోద్యోగుల సంఘ నిర్మాణ హక్కును అరికట్టే ప్రయత్నాలను నిరసించారు. ప్రభుత్వోద్యోగులకు కనీస సౌకర్యాలు ఒనగూర్చబడినవారు, వారు సమ్మెచేసే అగత్యమే వుండబోదని ఆయన వుద్ఘాటించారు.

ఆయన యిలా అన్నారు :

సమిష్టి రాయబారం హక్కు, కనీస జీతాల నిర్ణయం, ధరల పెరుగుదలను బట్టి జీతాల, కరువు భత్యాల పునఃపరిశీలన, వృద్ధాప్య సౌకర్యం, ఉద్యోగ హామీ, సంఘ స్వేచ్ఛ, సక్రమమైన ప్రమోషన్‌లు - యివి గ్యారంటీ చేయబడినవాడు ప్రభుత్వోద్యోగులు సమ్మె చేయరని నేను హామీ యిస్తున్నాను.

కేంద్ర ప్రభుత్వం తీసుకు రానున్న కార్మిక శాసనంలో ఈ పైఅంశాలు పొందుపరచాలని కేంద్ర కార్మిక మంత్రి గిరిగారిని కోరుతున్నాను. ఇంగ్లాండు, డెన్మార్కులలో మాదిరి మన దేశంలో కూడా ప్రభుత్వోద్యోగులు గ్రేడ్ యూనియన్‌లను నిర్మించుకొని తమ హక్కుల రక్షణకు పాటు పడాలి."

తీర్మానాలు

ఆంధ్ర, హైద్రాబాద్ శాఖల కార్యదర్శులు నిన్నటి సమావేశంలో ప్రవేశపెట్టిన నివేదికలపై చర్చలు ముగిసాక నేడు సభలో యీ క్రింది తీర్మానాలు ఆమోదించారు:

ఎక్సైజు యన్. జీ. ఓల సంఘాన్ని ప్రభుత్వం వెంటనే గుర్తించాలి. హైద్రాబాదు కలెక్టరేట్‌లోని తాత్కాలిక పదవులను ఖాయం చేయాలి.

ఎక్సైజు వుద్యోగుల బదిలీ సందర్భంలో వారి బిడ్డలకు ఉచితభోజన, నివాస సౌకర్యాలు, స్కాలర్‌షిప్పులు యివ్వాలి.

డిపార్టుమెంటు పరీక్షలలోవుత్తీర్ణులు కానంతమాత్రాన యన్. జీ. వోలను వుద్యోగాల నుండి తొలగించరాదు. ఉత్తీర్ణులయ్యేవరకు వారికి పరీక్షావకాశాలు లభింపచేయాలి.

లోయర్ డివిజన్ గుమాస్తా పదవుల వరకు మాత్రమే డైరెక్టు రిక్రూటింగు పద్ధతి వర్తింపచేయాలి. అటు తరువాత సీనియారిటీనిబట్టి ప్రమోషన్లుండాలి.

ప్రభుత్వోద్యోగుల ఆంతరంగిక నివేదికలు అనేక సందర్భాలలో పైవుద్యోగులు వ్యక్తిగత కక్షల సాధింపుకు వినియోగపడుతున్నందున వాటిని రద్దు చేయాలి.

క్లాసు 4 వుద్యోగులకు కూడా ప్రావిడెంటు ఫండు సౌకర్యం కల్గించాలి. దినభత్యం 10 ఆణాల నుండి 1-8-0 కు పెంచాలి.

కేంద్ర ఎక్సైజు శాఖలోని వుద్యోగుల జీతభత్యాలను ఇన్‌కమ్‌టాక్సు శాఖలోని వుద్యోగుల జీతాలస్థాయికి పెంచాలి.

ఎక్సైజు ఉద్యోగులపై వచ్చే ఆరోపణలు విచారించుటకు నిష్పాక్షిక కమిటీలను నియమించి, ఉద్యోగులు తమను సమర్థించుకొనుటకు అన్ని అవకాశాలు యివ్వాలి.

యన్. జి వో. లకు సంబంధించిన అనేక ఇతర తీర్మానాలుకూడా సభలో ఆమోదించబడ్డాయి.

కార్యవర్గం ఎన్నిక

నూతన సంవత్సరానికి యీ క్రింది వారిని కార్యవర్గంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు శ్రీ పి. ఎస్. సుబ్రహ్మణ్యం; ఉపాధ్యక్షులు; శ్రీ వి. కోటిరెడ్డి; ప్రధాన కార్యదర్శి: శ్రీ వి. వి. అప్పారావు; సహాయ కార్యదర్శి: శ్రీ వి. కుటుంబరావు. కోశాధికారి శ్రీ ఆర్. మచరయ్య మరో పదిమందిని ఆంధ్ర హైద్రాబాద్‌లనుండి కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొన్నారు.

శ్రీ కె. యస్. రామస్వరూప్‌గారి వందన సమర్పణతో మహాసభ జయప్రదంగా ముగిసింది. మహాసభానంతరం తేనీటి విందు, సంగీత ప్రదర్శకలు జరిగాయి.

వాడపల్లిలో శ్రీ మదారు అరెస్టు

స్టేషనులో చిత్రహింసలు

దాచేపల్లి, మే 17

హైద్రాబాద్ రాష్ట్రానికి చెందిన జానపాడు నివాసి శ్రీ మదారును వాడపల్లి పోలీసులు 15 వ తేదీ రాత్రి అరెస్టు చేశారు. ఆయనను స్టేషన్‌లో పెట్టి పోలీసులు తీవ్రహింసలకు గురిచేస్తున్నారు.

ఆరు సంవత్సరముల నుంచి రహస్య జీవితం గడుపుతున్న శ్రీ మదారు వాడపల్లిరాగా రామనబోయినమల్లయ్య అనే అతడు పోలీసులకు పట్టియిచ్చినట్లు తెలుస్తూంది.

మద్రాసు పోలీసులు శ్రీ మదారును హింసించడం స్థానిక ప్రజల క్రోధానికి గురి అవుతున్నారు.

నూతన ప్రాథమిక విద్యా ప్రణాళిక

ఆంధ్రరాష్ట్ర ఉపాధ్యాయ సంఘ ఉపాధ్యక్షుని వ్యాఖ్య

కడప, మే 18

నూతన ప్రాథమిక విద్యా ప్రణాళిక ఆచరణలో నిష్ప్రయోజనమవుతుందని ఆంధ్రరాష్ట్ర ప్రాథమికోపాధ్యాయ సంఘ ఉపాధ్యక్షులు శ్రీ బోనాల పుల్లన్నగారు వ్యాఖ్యానిస్తున్నారు.

ఈ ప్రణాళికను ప్రవేశపెట్టడం ద్వారా తక్కువమంది ఉపాధ్యాయుల చేత ఎక్కువమంది విద్యార్థులకు విద్య నరపగలమని ప్రభుత్వం భావించి వుండవచ్చునని, ప్రభుత్వ ఉద్దేశ్యమే నిజమైనట్లయితే నూటికి యాభైమంది ఉపాధ్యాయులను వృత్తినుండి తొలగించే ప్రమాదంవుందని ఆయన తన భయసందేహాలను వెలిబుచ్చుకున్నారు. పనిగంటలు తగ్గించినానుసే పాకు మాపి ఉపాధ్యాయుల ఆర్థిక జీవనం బాగుపరచాలనే కర్తవ్యానికి ప్రభుత్వం స్వస్తి చెప్పబోతోందని కూడ ఆయన అంటున్నారు.

బస్ కార్మికులు కలెక్టరు తదితర అధికారులకు టెలిగ్రాములు యిచ్చారు. ఈ విధంగా టెలిగ్రాములిచ్చారనే కారణంతో సెం 761 బస్‌మీద తిరుగుతున్న డ్రైవరును దొంగ కార్మికులచే బస్‌లు నడిపించుటకు పైకంటెనీ యజమానులు కొట్టించారు. తగాదా శాంతియుతంగా పరిష్కరించుటకు కృషిజరుగుతూంది. (వి. వి.)

1953 మే 20 బుధవారం

విజయ సంవత్సర

నిజ వైశాఖ శుద్ధ

సప్తమి ప. 10-57

ఆశ్లేష ప. 11-41

కంచుకాగడా

ఇందులో తక్కువ తిన్నదెవరు?

ఆచార్య రంగాగారు తిరుపతిలోనే రాజధాని వుండాలంటున్నారేమిటి?

ప్రకాశం పంతులుగారు రాజధాని విషయమై నోరు మెదపరెందుకు?

సంజీవరెడ్డిగారు వాల్తేరులో రాజధాని పెట్టాలని వాదించుతున్న మాట నిజమేనా?

ఇలా పదవులకోసం మంతనాలాడుతూ బేరాలు సాగించుతున్న అవకాశవాదుల మధ్య సయోగం సాధ్యమవుతుందా?

ఒకవేళ సాధ్యపడినా ఎంతకాలం నిలుస్తుంది?

వీరంతాచేరి ఆంధ్ర ప్రజానీకాన్ని గంగలో దించుతారా?

కాస్త రాజకీయాలు తెలిసిన ప్రతి ఆంధ్రాభిమాని నేడు అడుగుతున్న ప్రశ్నలివి!

ఆంధ్ర రాష్ట్రాన్ని వాయిదా వేయించటానికి తాపత్రయ పడేవారిలో నీలం సంజీవరెడ్డిగారు, రాజగోపాలాచారిగారు ఇద్దరూ ప్రముఖులే! ఉభయులూ ఉపవాస దీక్షబూనిన శ్రీరాములుగారిని ఆక్షేపించిన వారే!

కాని వీరి ఆటంకాలను భగ్నంచేసి ఆంధ్ర ప్రజలు తమ రాష్ట్రాన్ని సాధియకున్నారు. తీరా రాష్ట్రంవచ్చి తీరుతుందనినిశ్చయమయ్యాక సంజీవరెడ్డిగారు ఆంధ్రుల హక్కులను కాపాడ్డమొనగాడివలే రాజాజీ ఎత్తుగడలను ఎదిరించుతానని వాగ్యుద్ధం ప్రారంభించారు.

రాజాజీ తన మంత్రివర్గంలోని ఆంధ్రులను పాచికగా జేసికొని, ఆంధ్ర కాంగ్రెసుపార్టీ తగాదాలలో తలదూర్చాడు. తన పక్షానికి బలం చేకూర్చడానికి రంగాగారి లోక్ పార్టీకి కాంగ్రెసులో అనుబంధ సభ్యులుగా చేరమని సలహా యిచ్చాడు.

ఈ బెడదనుండి రక్షించుకోడానికి సంజీవరెడ్డిగారు ప్రకాశం పంతులుగారి చుట్టూ ప్రదక్షిణం ప్రారంభించాడు. ప్రజాసోషలిస్టులనుకూడమంత్రివర్గంలో చేర్చుకుంటే ఉభయులకు పోటీపెట్టి తాను, గోడమీద పిల్లివాటంగా, కూర్చుని పెత్తనం సాగించవచ్చునని ఆయన ఎదురాస్తు!

ఈ విధంగా రాష్ట్రం రాకముందే పదవుల పంపకంకోసం రభస ప్రారంభమయింది. గడ్డి ఎక్కకముందే ఒకరి కాళ్లు ఒకరు లాక్కోడం ప్రారంభించారు.

ఎత్తుపై ఎత్తులు

రాజధాని విషయమై వచ్చే పరస్పర విరుద్ధమైన ప్రకటనలన్నిటికీ మూలకారణమిదే! సంజీవరెడ్డిగారి పునాదిని బ్రద్దలుచేయాలని రంగాగారి ప్రయత్నం! రంగాగారి పునాదిని నీల్చాలని సంజీవరెడ్డిగారి తాపత్రయం!

శ్రీ బాగ్‌ప్యాక్టును రద్దుచేయడంలో సంజీవరెడ్డిగారికంటే తాను మొనగాడుగా రంగాగారు తయారయ్యారు. ఏమైనాసరే రాయలసీమలోనే రాజధానివుండాలనీ, మద్రాసు సమీపంలో శ్రీవారి గురుకులమైన రాజగోపాలాచారిగారి సలహాలు పొందడానికి అనుకూలంగా తిరుపతిలో రాజధానివుండాలని గట్టిగా వాదించుతున్నారు. రాయలసీమ కాంగ్రెసువారిని తనకు అండగా చేసికోవాలని రంగాగారి వ్యూహం!

విశాఖపట్నంలో రాజధానిపెట్టాలని సంజీవరెడ్డిగారు కృషిచేస్తున్నారు.

ప్రజా సోషలిస్టులతో స్నేహాన్ని పెంపొందించుకోడానికీ, లోక్‌పార్టీని బ్రద్దలుచేసి విశాఖ అసెంబ్లీ సభ్యులలో కొందరినైనా తమ అనుచరులుగా చేసికోవాలనీ శ్రీవారి లక్ష్యం.

ఎన్నికలలో ఓడిపోయిన మాజీ మంత్రి కళా వెంకట్రావుగార

ఏటేటు మితిమీరుతున్న రాయలసీమ కరువు

విరివిగా విరాళాలిచ్చి ఆదుకోవాలని ఆంధ్ర రాష్ట్ర ఐక్యక్షామనివారణ కమిటీ విజ్ఞప్తి

విజయవాడ, మే 18

నాలుగు సంవత్సరాలనుండి వరుసనే కరువుతో బాధపడుతూన్న సోదర రాయలసీమ ప్రజానీకానికి అదనపు జిల్లాలఆంధ్రులు విరివిగా విరాళాలిచ్చి తోడ్పడాలనికోరుతూ నిన్నను విజయవాడలో సమావేశమైన ఆంధ్రరాష్ట్ర ఐక్య క్షామనివారణ సంఘ కార్యవర్గంవారు తీర్మానం చేశారు.

ఆంధ్రరాష్ట్ర ఐక్య క్షామనివారణ కమిటీ సమావేశం మే 17 వ తేదీ సాయంకాలం సంఘ కార్యాలయంలో శ్రీ కాట్రగడ్డ మధుసూధనరావుగారి అధ్యక్షతను జరిగింది.

గత సమావేశంనుండి ఇప్పటివరకు జరిగిన కృషిని గురించి జమా ఖర్చులను గురించి కార్యదర్శి వై. వి. కృష్ణారావుగారు రిపోర్టు యిచ్చారు. కడపజిల్లా క్షామనివారణ కమిటీ కార్యదర్శి, శ్రీ కె. వెంకటరామిరెడ్డి చిత్తూరు జిల్లా క్షామనివారణ కమిటీ కార్యదర్శి శ్రీ పి. కె. నారాయణరెడ్డిగార్లు తమ తమ జిల్లాలలోని క్షామపరిస్థితులను గురించి వివరించారు.

గత ఏడాది వలెనే ఈ ఏడుకూడా అదనపు జిల్లాలనుండి పీలున్నంతవరకు ధన ధాన్యాలు వసూలుచేసి గంజి కేంద్రాలను నడపవలసిన అవసరాన్ని కమిటీ ముందుంచారు. రాయలసీమ జిల్లాల పరిస్థితిని చర్చించిన తరువాత సంఘ కార్యకలాపాలను కొనసాగించాలని తీర్మానించడమైనది.

ఇతర తీర్మానాలు

అప్పులు విరివిగా స్వంత పూచీపై యివ్వాలి.

4. అన్నిరకాల అప్పులపై 2 సంవత్సరములు మారటోరియం ప్రకటించాలి.

అదనపు జిల్లాల ఆంధ్రులకు విరాళాలకై విజ్ఞప్తి

గడిచిన సంవత్సరం ఈ కమిటీ యిచ్చిన పిలుపునందుకొని సోదర రాయల సీమాంధ్రుల సహాయార్థమై 2000 బస్తాల ధాన్యం రు 30,000 ల రూపాయలు విరాళాలు యిచ్చినారు. ఈ విరాళాలతో రాయలసీమ, గుంటూరు, నెల్లూరుజిల్లా క్షామప్రాంతాలలో 50 సంకటి కేంద్రములు తెరచి సుమారు 6లక్షలమందికి సంకటిపెట్టబడినది. చిత్తూరుజిల్లాలో వైద్యసహాయమునకు రు 1000 లు కూడ ఇవ్వబడినవి.

ఈ యేడు రాయలసీమ జిల్లాలోని పైన పేర్కొన్న తాలూకాల్లో నిరుటికంటె మరీ దారుణ పరిస్థితులు ఎర్పడ్డాయి. కరువుగా 4 ఏండ్ల నుండి వస్తున్న కరవులో రైతు ఆర్థిక జీవనం [illegible] ప్రజలకు ఈ కమిటీ కోరుతోంది.

ప్రభుత్వ చర్యలు అంతేస్తూ తీర్మానం

ఈ సంఘం విజ్ఞప్తిననుసరించి బుడాపెస్టునుంచి ప్రపంచ ప్రజాతంత్ర యువజన సమాఖ్యవారు రాయలసీమ క్షామపీడితులకు పంపినవేయి మాంసం డబ్బాలను ఈ కమిటీకి అందించు నిరాకరించిన కేంద్ర ప్రభుత్వ చర్యను ఈ కమిటీ ఖండిస్తోంది.

రెడ్‌క్రాసు ద్వారా అనంతపురం జిల్లా కదిరిపాలూకాలోను, కడపజిల్లా పులివెందుల తాలూకాలోను ఆయా జిల్లాల క్షామనివారణ కమిటీల సలహాలతో పందడానికి ఏర్పాటు చేస్తామని ఆహారశాఖా రిజియనల్ డైరక్టరు హామీ యిచ్చి సదరు మాంసం డబ్బాలను స్వాధీనం చేసుకొని 4 మనుషుల యినప్పటికీ, ఇంతవరకు వాటిని పై ప్రాంతాలలో పంపిణీ చేయనందుకు ఈ కమిటీ నిరసన తెలియజేస్తోంది. ఇప్పుడయినను ఆ మాంసం డబ్బాలను కదిరి, పులివెందల తాలూకాలలోని క్షామపీడితులకు అందించడానికి సత్వర చర్యలు తీసుకోవాలని రెడ్‌క్రాసు సంఘాన్ని ఆహారశాఖా రీజియనల్ డైరక్టరు, కేంద్రప్రభుత్వాలను కోరడమైనది.

మందుల పంపకం

తమ విజ్ఞప్తి నందుకొని ప్రపంచ విద్యార్థి సమాఖ్యనుండి, చైనా పోలండు దేశాల విద్యార్థి సంఘాలనుండి వచ్చిన 20 వేల (ఇండియన్ మార్కెట్టు సుమారు 40 వేల) రూపాయల ఖరీదుగల మందులకు కష్టమ్సువగైరా పన్నుల నుండి మినహాయింపు పొంది, వాటిని జెలివరీ తీసుకొని, సదరు మందులను ఈ కమిటీద్వారా పంపకం చేయించుటకు ఆంధ్ర విద్యార్థి సంఘం వారు అంగీకరించారు. ఈ పనులకు అవసరమయిన ఖర్చులకుగాను పై సంఘం కార్యదర్శి శ్రీ యం. సిద్దయ్యగారు అడిగిన రు 370/-లను సబ్‌కమిటీసభ్యులను సంప్రతించి ఇవ్వడమయినది. పైచర్యను సదరు మొత్తమును ఈ కమిటీవారు అంగీకరించుతూ తీర్మానించడమైనది.

గంజి కేంద్రాల నిర్వహణ

సంఘనిధిలో నుండి కడపజిల్లా పులివెందుల కమలాపురం తాలూకాల్లో రెండు గంజికేంద్రములు నిర్వహించుటకు రు. 1200/-లు, చిత్తూరుజిల్లాలో వాయల్‌పాడు, పుత్తూరు తాలూకాలలో రెండు గంజి కేంద్రములు నడుపుటకు రు. 1200/-లున్నూ, అనంతపురం జిల్లాలో ఒక గంజి కేంద్రము నడుపుటకు రు. 600/- లున్నూ యిచ్చుటకు తీర్మానించడమైనది.

జమా - ఖర్చుల ప్రకటన

1953 మే నెల ఆఖరు వరకు అయిన జమా ఖర్చులను ఆడిట్ చేయించి ప్రకటించుటకు తీర్మానించడమైనది. ఆడిట్ రిపోర్టుతోపాటు క్షామ ప్రాంతాలలో ఈ సంఘం ఆధ్వర్యాన జరిగిన కృషిని స్పష్టంగా ప్రకటించుటకు కూడా తీర్మానించడమైనది.

ఇంతవరకు అయిన జమా ఖర్చులు

జమలు.	ఖర్చులు.
రు. 28970-5-9	రు. 25511-2-11
	నిల్వ. „ 3459-2-10
28970-5-9	„ 28970-5-9

జమా ఖర్చుల పట్టిక ఆమోదించడ మయినది.

రాయలసీమ కరువు

రాయలసీమలో మదనపల్లి, చిత్తూరు, వాయల్‌పాడు, పుత్తూరు, రాయచోటి, పులివెందల, కమలాపురం, కదిరి, ధర్మావరం, పెనుగొండ, అనంతపురం కడప, కంభం, మార్కాపురం తాలూకాల్లో గడిచిన సంవత్సరము కంటె ఈ యేడు మరీదుర్భర క్షామ పరిస్థితులు ఎర్పడ్డాయి. పై ప్రాంతాలలో అసలే విత్తనం పడలేదు. విత్తనంవేసినా పైరు పూర్తిగా ఎండిపోయినది. రాయలసీమ జిల్లాలోని మిగతా ప్రాంతాలలోకూడా సకాలంలో వర్షాలు పడక పంటలు పండకపోవడంతో ఆర్థికలితో కాలం గడుపుచున్నారు. పనులులేక, అప్పులు దొరకక వ్యవసాయ పనిముట్లను, కడకు పవిత్రమైన మంగళ సూత్రాలనుకూడా తెగనమ్ముకొని రైతాంగం బాధలు పడుతున్నారు. ధనిక రైతు కుటుంబాలలోని వారు కూడా గంజికేంద్రాలకు పోతున్నారంటె పరిస్థితులయొక్క తీవ్రతను వేరుగా చెప్పనక్కరలేదు. వేలసంఖ్యలో ఇటుసర్కారు జిల్లాలకేకాక మర్మగోవా తుంగభద్ర ప్రాంతాలకు వలస పోతున్నారు.

ప్రభుత్వ నిర్లక్ష్యపై విరి

పరిస్థితులిలా దారుణంగా వుంటే ప్రభుత్వం రాయలసీమలో కరువు లేనట్లుగా వాతావరణాన్ని సృష్టించి తన బాధ్యతను తప్పించుకొంటుంది. లోగడ తెరచిన గంజికేంద్రాలలో 3/4 మూసి వేసింది. కొద్ది ప్రాంతాలలో మాత్రము కొన్ని గంజికేంద్రాలు వుంచబడ్డాయి. మిగత కరవు ప్రాంతాలలో ఎం మొరపెట్టుకొన్న ప్రభుత్వం పట్టించు కోవడంలేదు. నామ మాత్రముగా ప్రారంభించబడ్డ కరువు పనులు నిలిపివేయబడ్డాయి. పైగా పంటలు పండని ప్రాంతాల్లో నిర్బంధముగా బాధ్యతగా భస్తువాసూళ్ళు కూడా సాగిస్తున్నది. ప్రభుత్వం యొక్క ఈ నిర్లక్ష్య నిరాదరణ పైఖరిని ఈ కమిటీ గర్హిస్తూ వెంటనే రాయలసీమ కరువు నివారణకై ఈ క్రింది పనులు తక్షణంతీసుకోవాలని కోరుతూ తీర్మానం చేసారు.

1. కరువు ప్రాంతాలన్నింటిలో గ్రామానికొక గంజి కేంద్రం నెల కొల్పాలి.

2. రాయలసీమ అంతటా కరువు పనులు ముఖ్యంగా యిరిగేషన్ పనులు ప్రారంభించి నిరుద్యోగులందరికీ పనులు కల్పించాలి.

3. కరువు అప్పులు, తక్కావీ విచ్ఛిన్నమైపోయింది. కడుపు కూటికోసం మానాన్ని సహితం అమ్ముకుంటున్నారు. ఈ పరిస్థితి గమనించి ఈ యేడు కూడా సోదరాంధ్రులను కొంతవరకైనా ఆదుకొనేందుకు తిరిగి ధన ధాన్య రూపేణా విరాళాలు యివ్వాలని అదనపు జిల్లాల ఆంధ్ర ప్రజానీకానికి ఈ కమిటీ విజ్ఞప్తిచేస్తోంది. దీనితోపాటు ప్రభుత్వ నిర్లక్ష్య పైఖరిని ఖండిస్తూ, క్షామ పీడితుల సహాయార్థం పైన వివరించిన చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రభుత్వం పై తీర్మానాలద్వారా వత్తిడి తీసుకోరావాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం.

సోవియట్ విరాళాల దుర్వినియోగంపై తీర్మానం

ఐక్య క్షామనివారణ కమిటీ విజ్ఞప్తి నందుకొని రాయలసీమ క్షామబాధితుల సహాయార్థం సోవియట్ రష్యాలోని కార్మిక సంఘాలు 10 వేల టన్నుల గోధుమలు, 5 వేల టన్నుల బియ్యం, 5 లక్షల పౌండ్లబ్బాలు, 2½ లక్షల రొక్కం పంపినవిషయం అందరికీ తెలిసిన సంగతే. అయితే ఈ విరాళాలను రెడ్‌క్రాసు సంస్థ ద్వారా మద్రాసు, మైసూరు, హైద్రాబాదులలోని క్షామప్రాంతాలలో పంపకం జరగాలని కేంద్రప్రభుత్వం పట్టుపట్టడం, దాతలు ఆదిభంగానే తమ విరాళాలను రెడ్‌క్రాసుకు అందించడం జరిగింది.

కాని ఈ విరాళాలు క్షామపీడితులకు సక్రమంగా అందజేయబడకుండా బ్లాక్ మార్కెట్టులో అమ్మడం జరుగుతోంది. సోవియట్ గోధుమలు చిత్తూరు వగైరా పట్టణాలలో అమ్మబడిన విషయం, సోవియట్ పాలబబ్బాలు మద్రాసులో బ్లాక్‌మార్కెట్టులో అమ్ముతున్న వార్తలను ఇటీవల అన్ని పత్రికలలోను ప్రకటించబడ్డాయి. ఈ క్షామపీడితులకు సుహృద్భావంతో పంపిన విరాళమును ఈ విధంగా దుర్వినియోగం చేసిన ప్రభుత్వ చర్యను ఈ కమిటీ తీవ్రంగా నిరసిస్తోంది. సోవియట్ ధాన్యాలు, యింకా పంపిన విరాళమును ఈవిధంగా దుర్వినియోగం జేసిన ప్రభుత్వ చర్యను ఈ కమిటీ తీవ్రంగా నిరసిస్తోంది. సోవియట్ ధాన్యాలు ఇంకా పంపిణీ కాకుండా పలుప్రాంతాలలో గోడౌన్లలోను, తాలూకా ఆఫీసుల్లోను నిల్వవున్నాయని రిపోర్టులు వస్తున్నాయి.

సోవియట్ విరాళాలు ఏవిధంగా పంపిణీ చేయబడ్డదీ వివరమైన రిపోర్టు [illegible] ప్రభుత్వాన్ని ఈ కమిటీ కోరుతోంది.

ప్రభుత్వ చర్యలు అంతేస్తూ తీర్మానం

ఈ సంఘం విజ్ఞప్తిననుసరించి బుడాపెస్టునుంచి ప్రపంచ ప్రజాతంత్ర యువజన సమాఖ్యవారు రాయలసీమ క్షామపీడితులకు పంపినవేయి మాంసం డబ్బాలను ఈ కమిటీకి అందించు నిరాకరించిన కేంద్ర ప్రభుత్వ చర్యను ఈ కమిటీ ఖండిస్తోంది.

రెడ్‌క్రాసు ద్వారా అనంతపురం జిల్లా కదిరిపాలూకాలోను, కడపజిల్లా పులివెందుల తాలూకాలోను ఆయా జిల్లాల క్షామనివారణ కమిటీల సలహాలతో పందడానికి ఏర్పాటు చేస్తామని ఆహారశాఖా రిజియనల్ డైరక్టరు హామీ యిచ్చి సదరు మాంసం డబ్బాలను స్వాధీనం చేసుకొని 4 మనుషుల యినప్పటికీ, ఇంతవరకు వాటిని పై ప్రాంతాలలో పంపిణీ చేయనందుకు ఈ కమిటీ నిరసన తెలియజేస్తోంది. ఇప్పుడయినను ఆ మాంసం డబ్బాలను కదిరి, పులివెందల తాలూకాలలోని క్షామపీడితులకు అందించడానికి సత్వర చర్యలు తీసుకోవాలని రెడ్‌క్రాసు సంఘాన్ని ఆహారశాఖా రీజియనల్ డైరక్టరు, కేంద్రప్రభుత్వాలను కోరడమైనది.

మందుల పంపకం

తమ విజ్ఞప్తి నందుకొని ప్రపంచ విద్యార్థి సమాఖ్యనుండి, చైనా పోలండు దేశాల విద్యార్థి సంఘాలనుండి వచ్చిన 20 వేల (ఇండియన్ మార్కెట్టు సుమారు 40 వేల) రూపాయల ఖరీదుగల మందులకు కష్టమ్సువగైరా పన్నుల నుండి మినహాయింపు పొంది, వాటిని జెలివరీ తీసుకొని, సదరు మందులను ఈ కమిటీద్వారా పంపకం చేయించుటకు ఆంధ్ర విద్యార్థి సంఘం వారు అంగీకరించారు. ఈ పనులకు అవసరమయిన ఖర్చులకుగాను పై సంఘం కార్యదర్శి శ్రీ యం. సిద్దయ్యగారు అడిగిన రు 370/-లను సబ్‌కమిటీసభ్యులను సంప్రతించి ఇవ్వడమయినది. పైచర్యను సదరు మొత్తమును ఈ కమిటీవారు అంగీకరించుతూ తీర్మానించడమైనది.

గంజి కేంద్రాల నిర్వహణ

సంఘనిధిలో నుండి కడపజిల్లా పులివెందుల కమలాపురం తాలూకాల్లో రెండు గంజికేంద్రములు నిర్వహించుటకు రు. 1200/-లు, చిత్తూరుజిల్లాలో వాయల్‌పాడు, పుత్తూరు తాలూకాలలో రెండు గంజి కేంద్రములు నడుపుటకు రు. 1200/-లున్నూ, అనంతపురం జిల్లాలో ఒక గంజి కేంద్రము నడుపుటకు రు. 600/- లున్నూ యిచ్చుటకు తీర్మానించడమైనది.

జమా - ఖర్చుల ప్రకటన

1953 మే నెల ఆఖరు వరకు అయిన జమా ఖర్చులను ఆడిట్ చేయించి ప్రకటించుటకు తీర్మానించడమైనది. ఆడిట్ రిపోర్టుతోపాటు క్షామ ప్రాంతాలలో ఈ సంఘం ఆధ్వర్యాన జరిగిన కృషిని స్పష్టంగా ప్రకటించుటకు కూడా తీర్మానించడమైనది.

తెలంగాణా కేసుల డిఫెన్సుకై విరాళాలు

విరివిగా పంపాలని ప్రజాతంత్ర వాదులకు కార్యదర్శి విజ్ఞప్తి

హైద్రాబాద్, మే 17

హైద్రాబాద్ పీపుల్సు డిఫెన్సు కమిటీ కార్యదర్శి శ్రీ మనోహరరాజ్ సాక్జనా ఒక ప్రకటన చేస్తూ కోర్టులలో సాగుతున్న (తెలంగాణా) కేసులను నడపడానికై విరాళాలు కావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

పీపుల్సు డిఫెన్సుకమిటీ తెలంగాణాలో కాంగ్రెసు మిలిటరీ కోర్టులలో ఉరిశిక్షలు పొందిన రైతు యువకుల డిఫెన్సుకొరకై ఏర్పడింది. దాని ఆధ్వర్యంలో శ్రీ జయసూర్య ఎం. పి.

12 గురు తెలంగాణా రైతు యువకుల మరణ శిక్షలను యావజ్జీవ శిక్షలుగా మార్చబడడానికి కమిటీ చేసిన కృషియే కారణం అని, ఆ తర్వాత కమిటీ ప్రయత్నించి ఎందరో డిటెన్యూల విడుదలకు కారణభూతం అయిందనీ, చెప్పుతూ సాక్జనా తమ ప్రకటనలో "ఈ సంఘం నేడు 400 మంది జీవన్మరణాలకు కారణంకాగల 200 కేసులను నిర్వహిస్తూంది." అన్నారు.

"కమిటీ 1952 డిసెంబరు వరకు హాలీ 4 వేల రూపాయలు వసూలు చేసింది. అదంతా కేసులకొరకై వ్యయపడింది. నేడు కమిటీ పెద్ద ఆర్థికసమస్యతోవుంది. రజాకారు నిందితుల కేసుల్లోనూ, రజ్వీ కేసుల్లోనూ వకీళ్ళకు లక్షల రూపాయలు వ్యయపరుస్తున్న ప్రభుత్వం తెలంగాణా కేసులపై వకీళ్ళకు 75 రు. లు ఇస్తూంది. పెద్ద కేసులలో అంత చిన్న మొత్తానికి సమర్థులయిన వకీళ్ళు పనిచేయడానికి ముందుకురారు. అందుచేత డిఫెన్సు కమిటీయే వకీళ్ళను పెట్టవలసి వస్తూంది. దానికై ధనం కావాలి." అని శ్రీ సాక్జనా కాని ప్రజానీకానికి విజ్ఞప్తిచేశారు.

[ఎ. ఎస్. ఎస్.]

కోర్టు తీర్పును అమలు జరపాలి

కార్మికుల సత్యాగ్రహం

హైద్రాబాద్, మే 16

మార్వాడీ మౌల్డింగ్ వర్క్సు కార్మికుల 2 వ దళం నేడు వర్క్‌షాపువద్ద సత్యాగ్రహం చేసింది. ఈ దళానికి బాలక్కయనే 45 ఏళ్ళ స్త్రీ నాయకత్వం వహించింది.

మే నెల 13 వ తేదీన వర్క్‌షాపు యజమానులు ఇండస్ట్రియల్ కోర్టు తీర్పును త్రోసిపుచ్చి కొంతమంది కార్మికులను ఉద్యోగాలనుంచి తొలగించారు. దానికి వ్యతిరేకంగా ఇండస్ట్రియల్ కోర్టు తీర్పువలను జరపాలని, కార్మికులు సత్యాగ్రహం చేస్తున్నారు.

2 వ సత్యాగ్రహ దళం పెద్ద పూలగింపుతో వర్క్‌షాపు గేటు వద్దకు వచ్చాక వారిని పోలీసులు అరెస్టు చేశారు.

ఇంతవరకు 10 మంది సత్యాగ్రహులు అరెస్టయ్యారు. [ఎ. ఎస్. ఎస్.]

రైతు మహాసభకు పోలీసు ఆటంకాలు

హైద్రాబాద్, మే, 16

ఇబ్రహీంపట్నం (హైద్రాబాద్) పోలీసుల దుర్ణయాలను నిరసిస్తూ, దానిని వెంటనే నిలపాలని తెలంగాణా రైతు సంఘ కార్యదర్శి శ్రీ ఆరుట్ల లక్ష్మీనరసింహారెడ్డి రాష్ట్ర పోలీసు మంత్రికి మెమొరాండం సమర్పించారు.

ఇబ్రహీం పట్నంలో తాలూకా రైతుమహాసభను మే 20, 21 తేదీలలో జరపడానికి చురుకుగా ఏర్పాట్లుజరుగుతున్నాయి. సభానిర్వాహణకై రైతాంగం ఉత్సాహంగా పాల్గొంటూంది. ఆ సభను విచ్ఛిన్నం చేయడానికై పోలీసులు రైతు కార్యకర్తల యిండ్లపై దాడులు చేసి, వారిని అరెస్టు చేసి ప్రజలలో భయోత్పాతం కలిగించాలని ప్రయత్నిస్తున్నారు. ఇద్దరు కార్యకర్తలను అరెస్టుచేసి విడుదల చేశారు. దాడులలో, రైతుమహాసభ ఏర్పాట్లలో పాల్గొంటున్నారని రైతుల్ని బెదిరిస్తున్నారు.

ఈ దుశ్చర్యలను వెంటనే ఆపుచేయించాలనీ, రైతుమహాసభనుఆటంకపరుస్తున్న స్థానిక అధికారుల చర్యలను విచారించాలనీ శ్రీ లక్ష్మీనరసింహారెడ్డిగారు తమ మెమొరాండంలో తెలిపారు.

తుని తాలూకా ప్రథమ కమ్యూనిస్టు మహాసభ

కార్యదర్శిగా శ్రీమతి యినుగంటి రామతులశమ్మ ఎన్నిక

తుని, మే 16

తుని తాలూకా ప్రథమ కమ్యూనిస్టు పార్టీ మహాసభ పాయికరావుపేటలో 15 వ తేదీన జరుపబడింది. సభకు శ్రీమతి యినుగంటి రామతులశమ్మగారు అధ్యక్షత వహించారు. సభకు తుని, యలమంచిలి తాలూకాలనుంచి 40 మంది పైగా ప్రతినిధులు వచ్చి పాల్గొన్నారు.

పార్టీపాలసీ, కార్యక్రమము, ఆత్మవిమర్శనా రిపోర్టు జిల్లా పార్టీతరపున ఇనుగంటి నారాయణరావుగారు ప్రవేశపెట్టారు. కొంతచర్చ జరిగినతర్వాత ఇవి ఏకగ్రీవంగా అంగీకరించబడినవి. తాలూకా కమిటీకి 7 గురు సభ్యులు ఎన్నుకోబడ్డారు తాలూకా కమిటీ కార్యదర్శిగా శ్రీమతి ఇనుగంటి రామతులశమ్మగారు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

సభా ప్రారంభంలో కామ్రేడ్, స్టాలిన్, గోత్వాల్డు, రాష్ట్రంలో ప్రాణాలు అర్పించిన మృత వీరులకు, పొట్టి శ్రీరాములుకు, ఆంధ్రరాష్ట్రోద్యమంలో ఆహుతి అయిన అమర జీవులకు సభ లేచి నిలబడి జోహారు లర్పించింది.

ప్రపంచ నాయకుల ఫోటోలతోను ఎర్ర జెండాలతోను సభామందిరం అలంకరించ బడింది.

బొల్తాపురం సుందరీ ప్రెస్ యజమాని అక్రమచర్య

గుడివాడ, మే 18

గుడివాడ బొల్తాపురంసుందరీ ప్రెస్‌లో 4 సంవత్సరాలుగా ట్రెడిల్ మెన్‌గా పనిచేయుచున్న అల్లూరి బాపిరాజు అను ప్రెస్ కార్మికుడు తి 1-5-53 న తన భార్య ప్రమాదమైన జబ్బులో వుండగా యజమానివద్ద శెలవు పొందివెళ్ళిపోయాడు. తిరిగి 13-5-53 న ప్రెస్‌కు వెళ్ళగా నీవు నాకు అనుసరం లేదు అని నిర్దాక్షిణ్యంగా ఆ కార్మికుని తొలగించినాడు. కనీసం నెలరోజులు నోటీసు ఆయినా యివ్వండి అని అడుగగా నిరాకరించాడు.

దాని మీదట యూనియన్ కమిటీ వెళ్ళి అడుగగా తిరిగి అదే సమాధానంలో నోటీసు కూడ యివ్వ నిరాకరించాడు. ఈ యజమాని యిలా అనేక సార్లు అన్యాయంగా వర్కర్సును పని నుండితొలగించటం న్యాయంగా రావలసిన క్యాజుయల్ లీవు, సిక్కులీవులు ఎగ్గేయటం జరిగింది. చాలాసార్లు లేబరు ఆఫీసరుగారి కేసులుద్వారా జరిమానాలు విధించబడ్డాయి.

ఈ విషయమై లేబరు కమిషనరుకు విటిషన్ పెట్టడం జరిగింది. కనుకు తోటి కార్మికులంతా యజమాని చర్యను ఖండించుతూ తొలగించిన కార్మికుని పనిలో చేర్చుకొనేలా ఆందోళన చేయాలని గుడివాడ ప్రెస్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి శ్రీ అల్లాడి వెంకటేశ్వరరావుగారు వ్రాస్తున్నారు.

రాజోలు తాలూకాలో కాలేజీ

స్థాపించాలని విద్యార్థి ఫెడరేషన్ ప్రథమ మహాసభ తీర్మానం

రాజోలు, మే 15

రాజోలు తాలూకా ప్రథమవిద్యార్థి ఫెడరేషన్ మహాసభ రాజోలులో మే 9 దిన జరిగింది. ఉదయం 8 గం. లకు శ్రీ యన్. సాంబశివరావుగారు జండా ప్రతిష్ఠాపన బరిపారు. తరువాత ప్రతినిధుల సమావేశానికి 80 మందిప్రతినిధులు హాజరయ్యారు. జాన్ సుందరావు, భగవాన్, కృష్ణమూర్తిగార్లతో అధ్యక్ష వర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోబడింది. మృతవీరులపై సానుభూతి తీర్మానం అయ్యాక, తాలూకావిద్యార్థి ఉద్యమ రిపోర్టును శ్రీ జాషువగారు ప్రవేశ పెట్టారు. తరువాత ఆంధ్రరాష్ట్రం మీద, హరిజన హాస్టళ్లమీద, 60% విద్యార్థులను పబ్లిక్ పరీక్షల్లో పాసుచేయాలనే సమస్యమీద, విద్య పద్ధతి తొలగించాలనే సమస్యమీద తీర్మానాలు గావించబడ్డాయి. ముఖ్యంగా ఆ హైస్కూలు పని చేస్తున్న రాజోలు తాలూకాలో కాలేజీ స్థాపించబడాలనే తీర్మానం ప్రతినిధుల హర్షధ్వనులమధ్య ఏకగ్రీవంగా నెగ్గింది. పలువురు ప్రముఖులు యీ సమావేశంలో తమ సందేశాలను అందజేశారు. రాబోయే సంవత్సరానికి శ్రీ కృష్ణమూర్తిగారిని అధ్యక్షులుగను శ్రీ జి. కృపానందంగారిని ప్రధాన కార్యదర్శిగను మరి 13 మందితో కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. తరువాత 3 వందలమంది విద్యార్థులతో పట్టణమంతా ఊరేగింపు జరిగింది.

రాత్రి బహిరంగసభకు 1500 మంది ప్రజలు హాజరయ్యారు. ఆంధ్రరాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ ఉపాధ్యక్షులు శ్రీ ఎ. వీరాస్వామిరాజా, శ్రీ ఆర్. శేషగిరిరావు యం. యస్. సి. (కాకినాడ), ఇంకా తదితర విద్యార్థి నాయకులు ఉపన్యసించారు. తరువాత చేబ్రోలు కాంచనమాల (7 సం. బాలిక) చే భరతనాట్యం, మలికిపురం విద్యార్థి దళం వారిచే "ఆకలి చావులు" నాటిక, సభానేటిపల్లి విద్యార్థి దళంవారిచే "చరితార్థులు" నాటిక, అంతర్వేదిపాలెం విద్యార్థి దళంవారిచే "ప్రగతి" నాటికలు ప్రదర్శింప బడ్డాయి.

రాజకీయ తరగతులు

విజయవాడ, మే 16

కృష్ణాజిల్లా విద్యార్థి ఫెడరేషన్ రాజకీయ తరగతులు మే 29, 30, 31 తేదీలలో దివితాలూకా కొండారంలో (మొవ్వకు 1మైలు సమీపంలో) నడుపబడును. విద్యార్థి ఫెడరేషన్ కార్యకర్తలందరు 28 వ తేదీ సాయంత్రానికే ఇక్కడకు చేరుకోవాలి. భోజన సరుపాయాలు చేయబడతాయి.

పశ్చిమ గోదావరిలో

పశ్చిమగోదావరిజిల్లా విద్యార్థి ఫెడరేషన్ నేసని రాజకీయ తరగతులు నవుడూరు సమీపంలోగల కొణితివాడ గ్రామంలో జరుగును. రాష్ట్రవిద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ తిల్లాప్రగడ సత్యనారాయణ సహాయకార్యదర్శి శ్రీ ఎమ్. వి. ఆర్. సుందరావుగార్లు హాజరవుతారు. భోజనం, వసతి ఉచితం. కొణితివాడ గ్రామము నవుడూరుకు మైలున్నరదూరం. తణుకు ఏలూరు, నూజివీడు ఏలూరు బస్ లైను లో నవుడూరుఉంది. వివరాలకు వి. వీరాస్వామిరాజా, కార్యదర్శి, జిల్లా విద్యార్థి ఫెడరేషన్, పాలకొల్లు.

రేడియో

మే 21 : గురువారం

విజయవాడ (357.1 మీటర్లలో)

ఉదయము : 7-0 (తె. వా); 7-15 మద్రాసు వలె; 7-30 మద్రాసు వలె; 8-0 (ఆం. వా); మధ్యాహ్నం : 1-0 మద్రాసు వలె; 1-30 మద్రాసు వలె; 1-40 (హిం. వా.); 1-50 (తె.వా); 2-0 మద్రాస్ వలె; 2-10 హిందీపాఠం; 4-0 నాదస్వరం; సాయంత్రం : 5-30 పెల్లూరు కనకదుర్గాంబ; 5-50 పి. భువనేశ్వరరావు : వీణ; 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణము; 6-15 సంగీత శిక్షణ; 6-30 గ్రామస్థుల కార్యక్రమము; 7-0 (తె. వా); 715 గ్రామస్థుల కార్యక్రమము; 7-30 గానసుధ; 7-40 ఆకాశవాణి విజ్ఞాన పరిషత్. పృచ్ఛకులు : జి. వి. సుబ్బారావు, పాల్గొనువారు : పాటిబండ్ల అప్పారావు, పి. లక్ష్మీకాంతం, వి. వి. శర్మ; 8-0 పెల్లూరు కనకదుర్గాంబ; 8-30 పి. భువనేశ్వరరావు : వీణ; 9-0 (ఆం. వా); 9-15 గీతావళి : గణేశ్వరపు బాబూరావు; 9-30 సమాప్తి.

మద్రాసు (బి) (270.3 మీటర్లలో)

ఉదయము : 7-0 (తె. వా); 7-15 ఉదయగానము; 7-30 వాసుదేవన్; మధ్యాహ్నం: 12-0 కార్మికుల కార్యక్రమము; 12-30 వయొలిన్; 1-0 గీత మాలిక; 1-30 (ఆం. వా); 1-40 గీత మంజరి; 1-50 (తె.వా); 2-0 దిల్రుబా 2-10 హిందీపాఠము; 2-30 లలితాదేవి మాహాత్మ్యం; 4-0 కె. చొక్కలింగం; 4-30 పాశ్చాత్యసంగీతం; సాయంత్రం : 5-30 నాదస్వరం; 6-15 వేణువు; 6-30 గ్రామస్థుల కార్యక్రమము; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 ఇతిహాస పరిశీలన. ఘటనా చిత్రణ ప్రసంగము, కోరాడ రామకృష్ణయ్య; 7-45 బడేగులామ్ అలీఖాన్; 8-0 తమిళదేశ జానపద గీతాలు; 8-15 ద్వారం నాయుడుగారు వయొలిన్; 9-30 మరువువక్కుడి రాజగోపాలయ్యర్; 10-0 శ్రోతలుకోరిన పాటలు 10-30 సమాప్తి.

హైద్రాబాదు (411.0 మీటర్లలో)

ఉదయము : 7-0 (తె. వా); 7-15 టి. వి. సుబ్రహ్మణ్యశాస్త్రి; 8-0 (ఆం. వా); 8-15 (హిం. వా); 8-30 సహదేవ్ సింగ్; 8-40 అంతోని మాత్యూస్ వయొలిన్; 8-55 రియాజుద్దిన్ ఖాన్; మధ్యాహ్నం : 12-30 రాగ్ రాగిణి; 12-50 (మ. వా); 1-0 శ్రీ సంసార్; 1-30 శాస్త్రీయ సంగీతము; 1-40 భక్తిగీతాలు; 1-50 (తె. వా); సాయంత్రం : 5-30 బాలవినోదం; 6-0 ఆంథోనీ మాత్యూస్ : వయొలిన్; 6-10 స్థానిక ప్రకటనలు; 6-15 రియాజుద్దిన్; 6-35 సహదేవ్ సింగ్; 6-45 గ్రామసీమ; 7-0 (తె. వా); 7-15 గ్రామసీమ; (స్త్రీలకు); 7-45 (క.వా); 8-0 (ఉ. వా); 8-15 ప్రసంగం (హిందీ); 8-30 రియాజుద్దీన్ ఖాన్; 8-50 సహదేవ్ సింగ్; 9-0 (ఆం. వా.) 9-15 టి. వి. విశ్వనాథన్; 10-15 సమాప్తి.

సభలు సమావేశాలు

పశ్చిమగోదావరిజిల్లా యువజన విద్యార్థి ప్రతినిధులు జాయింటు సమావేశం మే 24, 25 తేదీలలో భీమవరం తాలూకా ఎండగండి గ్రామంలో జరుగుతుంది.

టోర్నమెంట్స్‌నిల్పుదల

ముట్లూరులో 20 వ తేదీన జరుగవలసిన టోర్నమెంట్సు అనివార్య కారణాలవల్ల వాయిదా వేశాం. 15 వ తేదీన మేము పంపిన (డ్రా) పేపరు చేరిన అన్నిటీములు మాకు రిజిస్టరు ఉత్తరము వ్రాయ ప్రార్థన.

మరల ఎప్పుడు జరిపేది తరువాత తెలియజేస్తాం. ఇట్లు,

శివాజీ మెమోరియల్ టోర్నమెంట్సు కమిటీ,
ముట్లూరు, 19-5-53.

క్రొత్త స్టాక్సు వచ్చాయి
స్టాలిన్ ఫొటోలు
సైజు "24×30" వెల : 0-14-0
విశాలాంధ్ర ప్రచురణాలయం
విజయవాడ

తెలంగాణా కమ్యూనిస్టులపై పోలీసుల రాక్షసకృత్యాలు

పోలీసు ఉద్యోగులు స్వయంగా సాగిస్తున్న దురంతచర్యలు

మిర్యాలగూడెం, మే 12

పార్టీ ఆదేశాన్ననుసరించి రహస్య జీవితాన్ని వదలి బహిరంగంగా వస్తూన్న కమ్యూని

తెలంగాణా యోధులపై మరణశిక్షల రద్దుకు తీవ్ర ఆందోళన

జరపాలని ప్రజాతంత్రవాదులకు అఖిల భారత కిసాన్‌సభ కార్యదర్శి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 18

అఖిల భారత కిసాన్ సభ ప్రధాన కార్యదర్శి శ్రీ నంబూరి ప్రసాదరావుగారు తెలంగాణా రైతు యువకులపై విధించబడిన మరణ శిక్షలను ఖండిస్తూ ప్రకటిస్తున్నారు. నిజాం నిరంకుశత్వాన్ని ఎదిరించి రైతులకు భూమిని సాధించే టందుకై తెలంగాణాప్రజ సాగించిన పోరాటంలో పాల్గొన్న ఈ యువకులను, రాజకీయఖైదీ లందరినీ వెంటనే విడుదల చేయాలని వారు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణా డిఫెన్సుకై విరివిగా విరాళాల నివ్వాలని కూడా విజ్ఞప్తి చేశారు.

ఆయన ప్రకటనలో ఇంకా యిలా ఉంది :

"ఏప్రిల్ ఆఖరువారంలో జరిగిన అఖిలభారత కిసాన్‌సభ, ఈ మధ్య 5 గురు తెలంగాణా రైతు యువకులపై విధించిన మరణ శిక్షలను ఖండించింది. నిజాము నిరంకుశత్వాన్ని ఎదిరించి, భూమికొరకై తెలంగాణా రైతాంగంసాగించిన మహాపోరాటంలో పాల్గొన్న ఈ యువకులను వెంటనే విడుదల చేయాలనీ, తెలంగాణాలోని ఇతర రాజకీయ ఖైదీలందరనూ కూడ వెంటనే విడుదల చేయాలనీ డిమాండు చేసింది.

"తెలంగాణా రైతువీరులయిన, వారి నాయకులయిన హైద్రాబాద్ కాంగ్రెస్ ప్రభుత్వం కక్షతో వ్యవహరిస్తూందన్న విషయం అందరికీ తెలుసు. రాష్ట్రంలోని క్రిమినల్ కోర్టులన్నింటా వందలాది క్రిమినల్ కేసులు నడుస్తున్నాయి. వీనిలో చాలభాగం ఎవరినో హత్యచేసినారంటూ పెట్టినవే. రజాకార్ల కాలంనాటి హత్యకేసులు కూడా ఇప్పుడు వారిపై పెడుతున్నారు. తెలంగాణా పుచ్యమానికి గుండాయవంటి నల్గొండ జిల్లాలో ప్రభుత్వం మరీ కసిగా వ్యవహరిస్తూంది.

ఒక్క మిర్యాలగూడెంతాలూకాలో కిసాన్ కార్యకర్తలపై పెట్టిన కేసుల్ని చూస్తే ఆకసి ఎంతవుందో అర్థం అవుతుంది. ఈ ఒక్క తాలూకాలో నేడు 70 మంది రైతు నాయకుల మీద 58 కేసులు నడుపుతున్నారు. వీనిలో 38 హత్యకేసులే. ఈ హత్యకేసులలో 48 మంది రైతుకార్యకర్తలను ఇరికించారు.

అదిరెడ్డికి ఉరిశిక్ష

తాలూకా ప్రజల ప్రియతమ నాయకులలో ఒకరయిన శ్రీ ఆదిరెడ్డి మీద 12 హత్య కేసులు ఆరోపించారు. మరొక ప్రజా నాయకుడు శ్రీ శీతారామరెడ్డిపై 5 హత్యకేసులు, నాలుగు లూటీ కేసులు పెట్టారు. ఇవిగాక శ్రీ ఆదిరెడ్డికీ, మరి ఆరుగురికీ గత మాసం ఉరిశిక్షలు వేశారు.

"నిందితులకు సాక్ష్యం తెచ్చుకొనే అవకాశాలు ఇవ్వలేదు. ఈ నాయకులకు వ్యతిరేకంగా సాక్ష్యాల నిప్పించేటందుకు పోలీసులు చిత్రహింసలకు పూనుకొంటున్నారు. నిందితుల సాక్షుల్ని కొడుతున్నారు. అందుచేత విచారణ నామమాత్రంగా తయారవుతూంది. ఈ యువకులను రక్షించవలసిన బాధ్యత ప్రజలపై వుంది.

"తెలంగాణా రైతుపోరాటం చాలా నాళ్ళ క్రితమే ఉపసంహరించుకోబడింది. గెరిల్లాల అధీనంలోవున్న ఆయుధాలన్నీ ఇదివరకే ప్రభుత్వానికి ఇచ్చివేయబడినాయి. తెలంగాణాలో మామూలుపరిస్థితు లేర్పడ్డాయని ప్రభుత్వమే ఎన్నోమార్లు ప్రకటించింది. అయినా ప్రభుత్వం తనకక్షవాదితనాన్ని మానలేదు. ఈ కక్షవాదితనం రైతులను భూములనుంచి బేదఖల్ చేసి, భూములను లాగుకొనప్రయత్నిస్తున్న భూస్వాములకు లాభకరం. బేదఖలీలకు వ్యతిరేకంగా పోరాడుతూన్న రైతాంగానికి నష్టకరం.

తెలంగాణా రైతుల రక్షణకై నడుముకట్టవలసిందని దేశంలోను, బయటనున్న ప్రజాతంత్రవాదులయిన ప్రజలకు, పార్టీలకు విజ్ఞప్తి చేస్తున్నాను.

హైద్రాబాద్ ప్రభుత్వపు కక్షవాదితనాన్ని నిరసించండి. మరణశిక్షలను, యావజ్జీవ శిక్షలను, ఇతర శిక్షలను రద్దుపరచి వెంటనే తెలంగాణాలోని రాజకీయ ఖైదీలందరనూ-శిక్షితులను, విచారణలో నున్న వారిని కూడ - విడుదల చేయమని కోరాలి.

"తెలంగాణా రైతు అభిమానులందరూ, తెలంగాణా వీర రైతాంగం యొక్క రక్షణకై విరివిగా విరాళాల నివ్వాలి. వారిని కష్ట సమయంలో ఆదుకోవాలి. విరాళాలను తెలంగాణా డిఫెన్సు కమిటీ సెక్రటరీ హైద్రాబాద్ (దక్కను) పేర పంపాలి."

లావోస్‌పై పిర్యాదు

సయాం ప్రభుత్వ నిర్ణయం

బాంకాక్, మే 18

లావోస్‌పై వియత్‌మిన్ దురాక్రమణ సాగుతూన్నదనీ, ఇది ఆగ్నేయ ఆసియా శాంతి భద్రతలకు ప్రమాదకరమనీ, ఐ. రా. స. ప్రణాళిక 34 వ సూత్రం ప్రకారం సయాం ఫిర్యాదు చేయ నిశ్చయించినట్లు రూఢిగా తెలుస్తూంది.

సయాం ప్రధాని ఫీబుల్ సంగ్రాం, సరిహద్దు ప్రాంతాలను పరిశీలించి వచ్చిన తరువాత, ఆతని అధ్యక్షతకింద జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం జరిగింది. ఐ. రా. సమితిలోని సయాం ప్రతినిధికి ఈ నిర్ణయాన్ని తంతిద్వారా తెలిపారటకూడా.

ఈ నిర్ణయం అమెరికా ప్రభుత్వ ప్రేరణపైనే జరిగిందని అభిజ్ఞ వర్గాలను కొంటున్నారు. ఫిర్యాదును ఫ్రెంచి ప్రభుత్వం ద్వారా దాఖలు చేయించేందుకు అమెరికా వారు మొదట్లో ప్రయత్నించారు. ఫ్రెంచి ప్రభుత్వం అందుకు నిరాకరించడంతో సయాం ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చారు.

చైనాతో వర్తకం

బ్రిటన్, అమెరికాల భేదాభిప్రాయాలు

లండన్, మే 18

నైనాకు, మిలటరీ ప్రాధాన్యతలేని సరకుల ఎగుమతినికూడా నిషేధించాలనే ఉద్దేశం బ్రిటిషు ప్రభుత్వానికి ఎంతమాత్రంలేదని, విదేశాంగశాఖ ఉపమంత్రి ఆంథోనీ నట్టింగ్ ఈవేళ కామన్సు సభలో తెలిపాడు.

ఈ వ్యాపారంకొనసాగడం అమెరికా వారికి ఇష్టంలేదు కాబట్టి, దీని విషయమై అమెరికా ప్రభుత్వంతో ఏమైనా ఆలోచించారాలని విలియం హామిల్టన్ ప్రశ్నించాడు.

జరుగుతున్న ఆలోచనలన్నీ యుద్ధావసర సరకులను గురించేనని. ఇతర సరకులను గురించి ఆలోచించ వలసిన అవసరంలేదని నట్టింగ్ జవాబుచెప్పాడు.

చైనాదేశానికి యుద్ధావసర సరకుల ఎగుమతిపై ఆంక్షలు విధిస్తూ ఐ. రా. సమితి చేసిన తీర్మానానికి పూర్తిగా అనుగుణంగా బ్రిటన్ వ్యవహరిస్తున్నదన్నాడు.

కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ పంజాబురావు దేశముఖ్ భోపాల్‌లో కమ్యూనిటీ ప్రాజెక్టు ప్రణాళిక క్రింద పనిచేసే యువజన శిబిరానికి ప్రారంభోత్సవం చేశారు.

తగిన అదను చూచుకొని బ్రిటన్‌తో కయ్యానికి సిద్ధం

ఒక ప్రక్క బ్రిటన్‌పై బెదరింపు మరో ప్రక్క అమెరికాను లాలింపు

ఈజిప్టు ప్రముఖుని ప్రకటన

కెయిరో, మే 18

"బేషరతుగా తక్షణం ఈజిప్టును వదలిపోవాలనే మా కోర్కెను అంగీకరించితే తప్ప, బ్రిటిషువారితో రాయబారాలకై ఒక వేదికపైన కూర్చోబోము" అంటూ ఈజిప్టు విప్లవ సమితి సభ్యుడు మేజర్ సాలా సలీమ్ ప్రకటించాడు.

సుడాన్ విషయమై ఆంగ్లో-ఈజిప్షియన్ ఒడంబడికకుదుర్చుటలో సహాయపడిన మేజర్ సలీమ్ కెయిరోలోని "రోజ్ ఎల్ యూసఫ్" అనే వార పత్రికకు ఇంటర్వ్యూఇస్తూ ఇంకా ఇలా అన్నాడు.

"సూయజ్ కాలువ చర్చల విషయంలో వాస్తవ పరిస్థితి ఏమిటంటే బ్రిటిషువాళ్ళతో సంభాషణలు నిలిపివేశాం.

"బ్రిటిషువాళ్ళు సూయజ్‌లోని సమ స్థావరాన్ని భూమి మీద ఏ ప్రాంతానికైనా తరలించుకు పోవచ్చు. అందుకు మేం సహాయపడతాం కూడా.

"వాళ్ళకిష్టమైతే దానిని వారిక్కడే వదలివేయవచ్చు. కాని అది నూటికి నూరుపాళ్ళు ఈ జిప్టుదై ఉండాలి. దానిపై సర్వ స్వాతంత్ర్యం ఈజిప్టుకుండాలి.

"ప్రస్తుత వైఖరినే బ్రిటిషువాళ్ళు ప్రదర్శించుతూ మంకుపట్టు పట్టినట్లయితే ఏంచేయాలో, దానికై మేం గత ఆరునెలలుగా సిద్ధపడుతున్నాం.

"మా సన్నాహాలు పూర్తిఅయ్యాక, మాలోమాకు ఆత్మవిశ్వాసం లభించాక, మేం కోరుకొన్న సమయంలో యుద్ధానికి దిగుతాం.

"సుదీర్ఘమైన, కఠోరమైన పోరాటానికి మన ప్రజలు సంసిద్ధ పడాలి.

"1936 వ సంధిని రద్దుచేసిన తర్వాత 1951 లో ఆడిన నాటకం తిరిగి ప్రదర్శింప బడదని ప్రతివారూ తెలుసుకోవాలి.

"వారు చేసిన తప్పుల ఫలితంగా మేం చాలా నష్టపోయాం. ఆ తప్పిదాలను చేయకుండా ఉండేందుకు అవకాశంవుంది.

"ఈసారి ఈనాటకంసుశిక్షితమైంది. అనేక ఆశ్చర్య సంఘటనలను ప్రదర్శించుతుంది కూడా."

ఈజిప్టు తన రెగ్యులర్ సేనతో పోరాటంలోకి దిగుతుందా, లేక దళాలతో పోరాటం సాగిస్తుందా అన్న ప్రశ్నకు సలీమ్ జవాబు చెప్పనిరాకరించుతూ ఇలా అన్నాడు.

"మాలో విజృంభణ విజయానికి దారితీస్తుందనేది ప్రధాన విషయం."

అమెరికా జోక్యాన్ని గూర్చి ప్రస్తావిస్తూ సలీమ్ ఇలా అన్నాడు.

"సుడాన్ విషయంలో సహాయం చేసినట్టే ఈజిప్టుకు సహాయం చేసే విధానాన్ని అమెరికా కొనసాగించితే మేం ఈ ఉద్యమాన్ని [illegible] ఆ [illegible] పక్షాలు, యూత్ పార్టీ ప్రభుత్వం అంటే 50 కోట్ల ప్రజల స్నేహాన్ని, సహకారాన్ని అమెరికా పొందగలదు.

"అమెరికా ఈ జిప్టుకు సహాయపడితే లాభమంతా దానికే. అలా సహాయపడకపోతే ఈజిప్టు కొచ్చిన నష్టమేమీ లేదు.

"సోవియట్ కనుక మధ్యప్రాచ్యంలోని కీలక స్థావరాలను సహజ సంపదలనుచేజిక్కించుకుంటే, సోవియట్ దే అంతర్జాతీయ రంగంలో పైచేయి కాగలదని అమెరికాకు తెలుసు. అందుకనే అమెరికా మధ్యప్రాచ్యంలోతనను బలపరచుకోవాలని చూస్తోంది. ఆ ప్రాంతంలో కమ్యూనిస్టులుబలపడటంగాని, దండయాత్రగాని ప్రతిఘటించ నిశ్చయించుకొంది.

"ఇక బ్రిటన్ విషయం. మధ్యప్రాచ్యంలో ముఖ్యంగా ఈజిప్టు అభివృద్ధి చెందడాన్ని బలపడటాన్ని బ్రిటన్ సందేహంతోను భయంతోను చూస్తుంది. ఆఫ్రికాకు కీలకమార్గమైన ఈజిప్టు బలపడితే, ఆ ఖండంలో తన పలుకుబడిని అది తగ్గించవేయగలదని బ్రిటన్ భయం. బ్రిటనుకు మిగిలిందల్లా ఆ ఒక్క ఖండమే. అందుచేత అది పోవడం అంటే దాని రొట్టె వెన్నా పోవడం అన్నమాట" అంటూ సలీమ్ ముగించాడు.

నైగేరియాలో కొట్లాటలు

32 మంది మరణం

లాగోస్, మే 18

ఉత్తర నైగేరియాలోని కానోనగరంలోని ఇటీవల కొట్లాటల్లో మరణ సంఖ్య 32కి పెరిగింది. 201 మంది గాయపడ్డారు. ఇందులో ముగ్గురు పోలీసులుకూడా ఉన్నారు.

నైగేరియాలోని ఉత్తర భాగంలో "ఉద్రిక్త పరిస్థితి" ఏర్పడిందని ప్రభుత్వము ప్రకటించింది. 'కానో'లో పరిస్థితి చేయిదాటి పోతున్నదట.

గత వారాంతంలో ఈ కొట్లాటలు రెండు రాజకీయ పక్షాల మధ్య ప్రారంభం అయ్యాయి. లక్షా ఏడువేల జనాభా కల్గిన కానా నగరం నైగేరియాలోకల్లా పెద్దది. ఇతర పెద్ద నగరాలలో కూడ పోలీసులు, మిలిటరీ కాపలా కాస్తున్నారు.

వారం రోజులనుంచి సాగిస్తున్న సత్యాగ్రహాన్ని నిలిపివేయాలని కోయం బత్తూరు బట్టల మిల్లు కార్మికులకు విజ్ఞప్తి చేయబడింది.

శాస్త్రి అవార్డుపై పార్లమెంటు సభ్యుల విమర్శ : ప్రభుత్వానికి మెమొరాండం

జీతాలకోతలవల్ల పారిశ్రామిక తగాదాలు పరిష్కారం కాజాలవని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మే 18

బ్యాంకు ఉద్యోగుల జీతభత్యాలపై శాస్త్రి కమిటీవారిచ్చిన తీర్పును విమర్శిస్తూ 74 మంది పార్లమెంటు సభ్యులు భారత ప్రభుత్వానికి మెమొరాండం సమర్పించారు. దీనిపైన ప్రతిపక్షాల వారంతా సంతకాలు చేశారు.

అఖిలభారత బ్యాంకు ఉద్యోగుల సంఘ ఉపాధ్యక్షులు శ్రీ హెచ్. ఎల్. పర్వానా కేడీవిషయాన్ని వెల్లడించారు. ఈ మెమొరాండం కేంద్ర ఆర్థికమంత్రి కొకటి, కార్మికమంత్రి కొకటి సమర్పించారు.

శాస్త్రి కమిటీతీర్పు బ్యాంకు ఉద్యోగులకు లోగడవున్న సౌకర్యాలను కూడా లేకుండా చేసిందనీ, దీనివల్ల సన్నకారు మధ్య తరగతివారు చాలా దెబ్బతింటారనీ ఆ మెమొరాండం పేర్కొంటోంది.

బ్యాంకు ఉద్యోగుల సౌకర్యాలకు పెట్టిన ఈ కోతను అంగీకరిస్తే ప్రజల కొనుగోలుశక్తాయి దెబ్బతినే అవకాశాలున్నాయని తత్ఫలితంగా ఇప్పటికే సంక్షోభంలో పడిన దేశ ఆర్థిక వ్యవస్థ ఇంకా క్లిష్ట పరిస్థితుల్లో పడుతుందని ఆ మెమొరాండం హెచ్చరిస్తోంది.

బ్యాంకు ఉద్యోగుల ఇబ్బందులను తొలగించడానికి ప్రభుత్వం తగుచర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతోంది. జీతాల కోతలవల్ల పారిశ్రామిక వివాదాలు పరిష్కారం కాజాలవు అని స్పష్టీకరిస్తోంది.

ఈ మెమొరాండంపైన కమ్యూనిస్టు పార్టీ, ప్రజాసోషలిస్టుపార్టీ, అకాలీ పార్టీ, తమిళనాడు టాయిలర్స్‌పార్టీ, జాతీయ జనతంత్రపార్టీ, వర్కర్స్ అండ్ పెజెంట్స్‌పార్టీల ప్రతినిధులు సంతకాలు చేశారు.

రాజధాని సమస్య

నిర్ణయించుటకు విజయవాడ పురప్రముఖుల సభ

విజయవాడ, మే 19

ఆంధ్ర రాజధాని విజయవాడలో నెలకొల్పవలెనని కోరుటకుగాను స్థానిక రామమోహన లైబ్రరీలో రేపు 20 వ తేదీ సాయంత్రం 6 గంటలకు సభ జరుగునని కన్వీనర్లు శ్రీ మల్లెల శ్రీరామమూర్తి, కోడూరి లక్ష్మీపతి రావు గారలు తెలియజేస్తున్నారు.

శ్రీ ఆరికెపూడి రామనాథం చౌదరి గారు అధ్యక్షత వహిస్తారనీ, పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు డాక్టర్ దక్షిణామూర్తి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ చెరుకుపల్లి పట్టాభిరామయ్య, మునిసిపల్ వైస్‌చైర్మన్ డాక్టర్ టి. వి. యన్. చలపతిరావు, మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ చాగంటి సూర్యనారాయణమూర్తి మొదలయిన ప్రముఖులు ప్రసంగిస్తారని వ్రాస్తున్నారు.

విజయవాడలో వర్షం

విజయవాడ, మే 19

నేటి మధ్యాహ్నం 3-15 నిలకు విజయవాడలో గాలీ, వర్షం ప్రారంభమైంది. వర్షాత్పూర్వం ఉష్ణోగ్రత 112 డిగ్రీలుంది. వర్షంతో వాతావరణం చల్లబడింది.

ఐ. రా. స. తీర్మానానికి అమెరికా మొగ్గుదల

సంభవమని సమితి వర్గాల నమ్మకం

సంప్రతింపుల వాయిదా పొడిగింపు

టోకియో, మే 19

రేపు తిరిగి ప్రారంభం కానున్నసమయాన కొరియా సంప్రతింపులు, అమెరికా ప్రతినిధివర్గం కోరికమీద ఈ నెల 25వ తేదీవరకు వాయిదా పడ్డాయి. చర్చలు తిరిగి ప్రారంభమయినప్పుడు అమెరికావారు వెనుకటి ఐ. రా. సమితి తీర్మానానికి అనుగుణమైన సూచనలు చేయవచ్చునని అనుకుంటున్నారు.

ఈవాయిదానుతామే కోరగా, ఉత్తర కొరియా ప్రతినిధివర్గం అందుకు అంగీకరించిందని అమెరికా ప్రతినిధివర్గం ఒక ప్రకటనచేసింది.

ఈలోగా, వెనుకటి ఐ. రా. సమితి తీర్మానానికి అనుగుణంగా సంప్రదింపులు సాగేలా చేసేందుకు ఐ. రా. సమితి వర్గాల్లోగట్టి ప్రయత్నాలు జరుగుతున్నాయని న్యూయార్కు వార్తలు. ఈ ప్రయత్నాల సందర్భంలో, అమెరికావారి కొత్త ప్రతిపాదనను ఖాతరుచేయకపోవడం గమనించతగ్గ విషయంగా ఉంది. ఈ ప్రయత్నాలకు అమెరికన్ ప్రతినిధులు ఏమీ ఆక్షేపణ చెప్పడంలేదని భారత ప్రతినిధి వర్గాలు తెలుపుతున్నారు. పాన్‌మున్‌జాన్‌లో సంప్రదింపులు తిరిగి ప్రారంభమయినప్పుడు అమెరికా ప్రతినిధివర్గం వెనుకటి ఐ. రా. సమితి తీర్మానాన్నే ప్రతిపాదించవచ్చునని అమెరికానుండి విశ్వసనీయంగా తెలుస్తూంది.

యుద్ధఖైదీల సమస్యపై టోకియోలో మంతనాలు

టోకియో, మే 18

కొరియా యుద్ధఖైదీల విషయమై ఉత్తర కొరియావారు సూచించిన తటస్థదేశ ఉపసంఘాన్ని అమెరికావారు అంగీకరించడంతో, పోలెండు జెకోస్లోవేకియాలను కూడా తటస్థదేశాలుగా గుర్తించినట్లవుతుందాబట్టి, అది తగదు అని అమెరికాలోని దక్షిణ కొరియా రాయబారి తీవ్రంగా ఆక్షేపించాడు. "ఆ దేశాల ప్రతినిధులను, సేవలను దక్షిణ కొరియాలోకి రానిచ్చే ప్రతిపాదనను అమెరికావారు ప్రాధాన్యతనిచ్చి పరిగణించకపోవడానికి విషయం" అని అన్నారు.

జపాన్‌దనీ రూఢిగా తెలుస్తూంది.

ప్రపంచంలో అత్యధిక సంఖ్యాక దేశాలు, అమెరికావారి కొత్త ప్రతిపాదన వెనుకటి ఐ. రా. సమితి తీర్మానానికి విరుద్ధంగా ఉన్నదనీ, ఉత్తరాదివారి ప్రతిపాదనే దానికి అనుగుణంగా ఉన్నదనీ విమర్శించడాన్ని అమెరికావారు గుర్తించక తప్పలేదు. దానితో తమ ప్రతిపాదనను కొద్దిగా సవరించేందుకు పూనుకుంటారని తెలుస్తూంది. జనరల్ హారిసన్ రావడం ఈ సందర్భంలోనే అని రూఢిగా అనుకొంటున్నారు.

హారిసన్ రేపు తిరిగి వెళ్తున్నాడు. యుద్ధఖైదీల విషయమై కొత్త ఆదేశాలతో హారిసన్ తిరిగి వెళ్తున్నాడని తెలుస్తూంది. అమెరికా ప్రభుత్వం నుండి కొత్త సూచనలేవీ రాలేదట.

హారిసన్ న్యూయార్కు చర్చలలో క్లాస్ రాజకీయ సలహాదారుడైన రాబర్టు మర్ఫీ కూడా పాల్గొన్నట్లు తెలుస్తుంది.

అమెరికాపై దక్షిణ కొరియా అలక

న్యూయార్కు, మే 18

కొరియా యుద్ధఖైదీల విషయమై ఉత్తర కొరియావారు సూచించిన తటస్థదేశ ఉపసంఘాన్ని అమెరికావారు అంగీకరించడంతో, పోలెండు జెకోస్లోవేకియాలను కూడా తటస్థదేశాలుగా గుర్తించినట్లవుతుందాబట్టి, అది తగదు అని అమెరికాలోని దక్షిణ కొరియా రాయబారి తీవ్రంగా ఆక్షేపించాడు. "ఆ దేశాల ప్రతినిధులను, సేవలను దక్షిణ కొరియాలోకి రానిచ్చే ప్రతిపాదనను అమెరికావారు ప్రాధాన్యతనిచ్చి పరిగణించకపోవడానికి విషయం" అని అన్నారు.

డీలిమిటేషన్ కమిషన్ ప్రతిపాదన

(1 వ పేజీ తరువాయి)

ఆంధ్రవిడిపోయిన తరువాత మద్రాస్ రాష్ట్రంలోని జనాభాకు ప్రజాసభలో 49 స్థానాలు లభించుతాయి. శాసనసభలో 945 స్థానాలుంటాయి.

అలాగే ఆంధ్రకు ప్రజాసభలో 28 స్థానాలు, రాష్ట్ర శాసనసభలో 168 స్థానాలూ ఉంటాయి.

వివిధ రాష్ట్రాలకు ప్రజాసభ స్థానాల కేటాయింపు

వివిధ రాష్ట్రాలకు ప్రజాసభలోని స్థానాలు ఈ క్రిందివిధంగా కమిషన్ నిర్ణయించింది. నిమ్నజాతులు, కొండజాతులకు ప్రత్యేకించబడిన స్థానాల సంఖ్యను బ్రాకెట్‌లో చూపబడింది:

ఉత్తర ప్రదేశ్ 86, (16), బీహార్ 55, (7), (6), బొంబాయి 49 (4),(5) మద్రాసు 49 (8); పశ్చిమబెంగాల్ 34, (6)(2), మధ్యప్రదేశ్ 29, (4).ఆంధ్ర 28, (4), హైద్రాబాద్ 25, (4), రాజస్థాన్ 21, (2) ఒరిస్సా 20, (4), (4), పంజాబ్ 17, (3), మైసూర్ 13 (2), తిరువాన్‌కూర్-కొచ్చిన్ 13 (1), అస్సాం 12 (1), (2), మధ్యభారత్ 11, (2),జమ్మూ-కాశ్మీర్ 6, సౌరాష్ట్ర 6, వింధ్యప్రదేశ్ 5, (1), (1), ఢిల్లీ 3, హిమాచల ప్రదేశ్ 2; భోపాల్ 2; అజ్మీర్ 1; త్రిపుర 2; (0); (1); మణిపూర్ 2, (0), (1); కచ్ 2; కూర్గు 1; బిలాస్‌పూర్.

రాష్ట్రశాసన సభల్లో స్థానాల కేటాయింపు

జమ్మూ - కాశ్మీర్‌కు తప్ప తతిమ్మా ఎ. బి. తరగతి రాష్ట్రాల శాసనసభలను ఈ క్రింది విధంగా స్థానాలు కేటాయించబడినాయి.ఇందులోనిమ్నజాతులకు, కొండజాతులకు ప్రత్యేకించబడిన స్థానాల సంఖ్యబ్రాకెట్‌లోచూపబడుతోంది :

ఉత్తరప్రదేశ్ 430, (78); బీహార్ 330, (41); (33), బొంబాయి 294, (25), (27); మద్రాసు 245, (39), (1); పశ్చిమబెంగాల్ 238, (45), (11); మధ్యప్రదేశ్ 232, (32), (2), ఆంధ్ర 168, (22), (4); హైద్రాబాద్ 175, (26), (3); రాజస్థాన్ 168, (18), (3); ఒరిస్సా 140, (25) (28), పంజాబు 119, (2), మైసూర్ 117, (21); తిరువాన్‌కూర్-కొచ్చిన్ 104. (10); అస్సాం 108, (5), (9); మధ్యభారత్; 99, (16), (13); సౌరాష్ట్ర 60, (2) (1); కెప్సు 60, (12).

కొండ ప్రాంతాలకు స్థానాలు

అస్సాం శాసనసభలోని మొత్తం 108 స్థానాల్లో 18 స్థానాలు అస్సాంలోని స్వపరిపాలనా జిల్లాలకు కేటాయించబడినాయి. ఆ స్థానాలు ఈ విధంగా పంచబడ్డాయి :

ఖాసీ, జైన్‌తియా కొండజిల్లాలకు 5, లూరోకొండ జిల్లా 4, లుషాయికొండ జిల్లా 3, నాగాకొండజిల్లా 3, ఉత్తర కచార్ కొండలు 1, మకార్ కొండలు 2.

ఈ ప్రతిపాదనలపై అభ్యంతరాలు ఉంటే 1953 జూన్ 3 వ తేదీలోపల పంపాలని కమిషన్ నిర్ణయించింది.

కమిషన్ ప్రతిపాదనలకు కొందరి వేదాభిప్రాయాలను కూడా గెజెట్ ప్రకటించింది.

అందులో ఢిల్లీరాష్ట్రానికి కమిషన్‌కు సహాయక సభ్యులుగా ఉన్న శ్రీయుత సుచేత కృపలాని, మరి యిద్దరు ఢిల్లీ శాసన సభ్యులు ఢిల్లీకి ప్రజాసభలోగల 4 స్థానాలను 3 స్థానాలకు తగ్గించడం పట్ల తమ అసమ్మతిని తెలిపారు.

రాజధానిగా ఢిల్లీకి ఉన్న ప్రత్యేక ప్రాముఖ్యతను దృష్టిలో వుంచుకొని స్థానాలను తగ్గించరాదనే అభిప్రాయాన్ని వారు వెలిబుచ్చారు.

భోజన హోటల్ ఎలా వుండాలో దుర్గా విలాస్‌ను పరిశీలించండి

మన ఆంధ్ర పట్టణాలలో హోటలు భోజనాలు సరియైన పద్ధతులలో లేవనేది నిర్వివాదాంశం. హోటలు భోజనం చేసేవారు తాము ఖర్చుపెట్టే డబ్బుకు కనీస ఆరోగ్య సూత్రాలకనుగుణ్యంగా నిలుచునిచ్చే భోజనం దొరకక అసంతృప్తి చెందుతున్నారు. సంతృప్తికరమైన భోజనవసతిని కలిగించే ఏర్పాట్లు ప్రతి హోటలు కల్గజేయటం కనీస ధర్మం. ఈ బాధ్యతల నిర్వహించినపుడు యీ హోటళ్ళు ప్రజల దృష్టిలో శాశ్వతంగా నిల్వగల్గుతాయి.

ఈమధ్య విజయవాడ గవర్నరుపేట సెంటరులో "దుర్గావిలాస్" మిల్టరీ భోజన హోటలు తెరువబడింది. అన్నిసదుపాయాలు కల్గించేసి సంతృప్తి నిచ్చేదిగావుంది. భోజనం ఖరీదు 0-12-0 మామూలే. అయితే మంచి సన్నని బియ్యంతోతయారైన భోజనం, 4 రకాల కాయగూరలు, రెండు మూడు రకాల పచ్చళ్ళు, స్వంతగేదెల పాలనుండి తయారైన నెయ్యి, పెరుగులు సమృద్ధిగా చేయబడుతున్నది. అన్ని రకముల మాంసపు కూరలు, పలావులు కూడ దొరకుతున్నాయి. ఇంతేగాక, విశ్రాంతినిచ్చే గదులు, సుఖంగావుండే ఫ్యాన్లు కూడావుంది. ఈ సకల సౌకర్యాలు ఎల్లప్పుడూ మేనేజిమెంటు కలుగచేస్తూ ప్రజల వన్నెల పొందవలయునని ఆశించుచున్నారు.

బహుమానం

ఈ నెల 12 వ తేదీ అర్ధరాత్రి గన్నవరం-విజయవాడలమధ్య M D. 2350 ట్రాక్టరుమీద వస్తూండగా మా తాలూకు తోలు సంచి జారి పడిపోయినది. ఆ సంచిలో రిజిస్ట్రేషను బుక్కులు, డ్రైవింగు లైసెన్సు ట్రాక్టరుకు సంబంధించిన యితర కాగితములు, డైరీ, వగయిరాలు ఒకరూపాయిలోపు చిల్లర వున్నవి. దొరికినవారు మాకు అందజేసినయెడల తగిన బహుమానము యివ్వగలము.

రావు అండ్ పార్టనర్స్
సరస్వతీ పిక్చర్ ప్యాలెస్ రోడ్డు
విజయవాడ-1

20—5—53

శ్రీ సరస్వతి
ఏక్-దో-తీన్ (హిందీ)
మోతీలాల్, మీనా
మూడు ఆటలు

శ్రీ మారుతి సినిమా
కన్నతల్లి
జి. వరలక్ష్మి, నాగేశ్వరరావు, వసంత
రెండు ఆటలు

శ్రీ దుర్గాకళామందిరం
తండ్రి
బి. యస్. సరోజ, ప్రేమవజీర్
రెండు ఆటలు

శ్రీ లీలామహల్
BEND OF THE RIVER
రెండు రోజులు మాత్రమే
మూడు ఆటలు

శేష్ మహల్
శుకరంభ
అంజలిదేవి, భరతభూషణ్
3 ఆటలు

★ నోటీ చూడండి!
శ్రీ కౌశిక్ వారి
కన్నతల్లి
జీవరత్నమ్మ-నాగేశ్వరరావు-నందియార్
వసంత-ఆర్.నాగేశ్వరరావు-పేకేటి

అతి మూత్రవ్యాధి వారంరోజులలో నెమ్మదించును

మూత్రంలో అధికంగా 'చెక్కెర పోవుట' అతిమూత్రవ్యాధి అంటారు. (DIABETES) ఇది యెంత ఉపద్రవకరమైన వ్యాధి అంటే, దీని పాలబడిన వారు ఆ రోజు కారోజు మృత్యువుకు అసన్నమౌతుంటారు. దీనికి డాక్టరు ఇన్‌సులిన్ ఇన్‌జెక్షన్ మాత్రమే కనిపెట్టారు. వాటివల్ల వ్యాధి పూర్తిగా నయం కానేకాదు. ఇన్‌జెక్షన్ల గుణము వున్నంతకాలం మాత్రం చెక్కెర తాత్కాలికంగా నిలిచిపోతుంది. ఈ జబ్బు లక్షణాలలో ముఖ్యమైనవి దాహం, ఆకలి, తరచుగా చెక్కెరతో మూత్రం బయలు వెడలటము, దురద మొదలైనవి. ఈ వ్యాధి ముదిరితే,రాచపుండు,కురుపులు, కంటిపొర యితర చిక్కులు సంభవించును. వీనస్ ఛారమ్ ఆధునిక శాస్త్రంలో అద్భుతమైన చికిత్స. దీన్ని వాడటంవల్ల వేనకువేల మంది మృత్యుముఖంనుండి బైటపడ్డారు. దీన్ని వాడితే రెండవ లేక మూడవ రోజునుండే మూత్రంలో చెక్కెర తగ్గించి అత్యధిక మూత్రంగూడ నివారిస్తుంది. మూడు రోజుల తరువాత మీకు బాగా తేలికయిస్తుంది. దీనికి పత్యంలేదు. ఇన్‌జెక్షన్ల అవసరంలేదు. ఇంగ్లీషులో వివరములకల కరపత్రానికి వ్రాయండి.ఉచితంగా పంపుతాము.

50 బిళ్లలబుడ్డి ఖరీదు రు. 6-12-0
ప్యాకింగు పోస్టేజి ఉచితము

వీనస్ రీసెర్చి లేబరేటరీ (V. R)
పోస్టుబాక్సు నెం. "587", కలకత్తా.

అగ్రరాజ్య సమావేశం

అదనపు భోగట్టా ఏమీలేదని కామన్సు సభలో చర్చిల్

లండన్, మే 18

"అగ్రరాజ్య నాయకుల సమావేశం గురించి ప్రయత్నాలు ఎంత దూరం వచ్చాయి"ని ఈవేళ కామన్సు సభలో పుల్లర్టోన్ అనే లేబరు సభ్యుడు ప్రధాని చర్చిల్‌ని ప్రశ్నించాడు.

ఇలాంటి సమావేశం మంచిదని తాను గత వారం చేసిన ప్రకటనకన్నా, అదనంగా ఇప్పుడేమీ చెప్పదలచుకోలేదని చర్చిల్ బదులు చెప్పాడు.

సంపాదకుడు, ముద్రాపకుడు, ప్రచురణకర్త :— కాట్రగడ్డ రాజగోపాలరావు
ముద్రణ :— స్వతంత్ర కన్‌సర్న్సు లిమిటెడ్‌వారి స్వతంత్ర ఆఫ్ సెట్ ప్రింటర్సు; బకింగ్ హాం పేట, విజయవాడ
సంపాదకవర్గం :— పద్దుపూరి చంద్రశేఖరరావు [